నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 17-12-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 111 పేజీలు:4 వెల: రూ.1/-

చైనా అధ్యక్షుడితో భేటీకానున్న ప్రధాని మోదీ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమీప భవిష్యత్తులో భారత ప్రధాని మోదీ భేటీ అవుతారని రష్యా వెల్లడించింది. రష్యా అధ్యక్ష భవన కార్యాలయం దీనిపై ఓ ప్రకటన చేసింది. ఆ భేటీలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. రష్యా, ఇండియా, చైనా మధ్య త్వరలోనే శిఖరాగ్ర సదస్సు జరగనున్నట్లు రష్యా అధ్యక్ష భవన అధికారి యూరీ ఉషకోవ్ స్థానిక వార్తాసంస్థకు తెలిపారు.

అయితే కొన్ని రోజుల క్రితం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ఇండియాకు వచ్చి వెళ్లిన విషయం తెలిసిందే. రష్యాతో ఆయుధాల ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో.. మోదీని ఢిల్లీలో పుతిన్ కలిశారు. ఇటీవల పుతిన్, జిన్‌పింగ్ మధ్య జరిగిన వర్చువల్ సమావేశంలో.. రష్యా, ఇండియా, చైనా మధ్య సహకారం గురించి చర్చ వచ్చిందని, అయితే ఆర్‌ఐసీ నియమావళి ప్రకారం త్వరలోనే ఈ మూడు దేశాల మధ్య సదస్సు జరగనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి ఉషకోవ్ తెలిపారు. ఢిల్లీకి పుతిన్ వెళ్లిన అంశాన్ని చైనా అధ్యక్షుడికి తెలియజేసినట్లు కూడా ఆయన చెప్పారు.

యాదాద్రి ఆలయ పునఃప్రారంభ పనులు వేగంగా పూర్తి చేయాలి : మంత్రి ఐకే రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16: సీఎం కేసీఆర్ ఆదేశాలకు మేరకు యాదాద్రి ఆలయ పునః ప్రారంభ పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహాద్భుత ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా రూపు దిద్దుకున్న యాదాద్రి ఆలయ పునః ప్రారంభ తేదీని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆలయ పనుల పురోగతి, మహా సుదర్శన యాగం, మార్చి 28న మహాకుంభ సంప్రోక్షణ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

అరణ్య భవన్ లో నిర్వహింన ఈ సమావేశానికి దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆర్ ఉ బీ ఈఎన్సీ గణపతి రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఈవో గీతారెడ్డి, అర్కిటెక్ట్ ఆనంద్ సాయి, తదితరులు హాజరయ్యారు.

యాదాద్రి దేవాలయ ప్రాంగణంతో పాటు టెంపుల్ టౌన్, కాటేజీల నిర్మాణాలు, లైటింగ్ ఏర్పాట్లు, కళ్యాణ కట్ట, దీక్షాపరులు మండపం, అన్న ప్రసాదం, వ్రత మండపం, గండి చెరువు సుందరీకరణ, బస్ టర్మినల్స్, తదితరల నిర్మాణాల పురోగతిపై మంత్రి చర్చించారు. మార్చి 21న సంప్రోక్షణకు అంకురార్పణ–మహా సుదర్శన యాగం, మార్చి 28న మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాల ఏర్పాట్లు, యాగశాలల నిర్మాణం, రుత్వికులకు బస చేసేందుకు విడిది, తదితర ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు.

గడువులోగా ఆలయ పునర్నిర్మాణ, విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పనుల తీరుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించుకుంటూ.. సకాలంలో పనులన్ని పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..భక్తజన సందోహం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాదాద్రి ఆలయ పునః ప్రారంభానికి ముహూర్తం దగ్గరపడుతుందన్నారు.

దాదాపుగా అన్ని పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, ఇంకా పెండింగ్ లో ఉన్న కొన్ని పనులను ఫిబ్రవరి లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశంతో ఈ పుణ్యక్షేత్రాన్ని సకల హంగులతో దేదీప్యమానంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు విమాన గోపుర బంగారు తాపడానికి విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు వస్తున్నారన్నారు.

ఎన్ఆర్ఐల నుంచి విరాళాల సేకరణకు ప్రత్యేక యాప్ఆ విష్కరణ..

ఎన్ఆర్ఐ దాతల నుంచి సేకరించిన నిధులతో ఆలయాల్లో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ మంత్రి తెలిపారు. తెలంగాణ ఐటీ శాఖ రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ ను గురువారం అరణ్య భవన్ లో మంత్రి ఆవిష్కరించారు. దైవ భక్తితో సేవ చేసేందుకు ఎంతో మంది శఎన్ఆర్ఐ భక్తులు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని, అలాంటి వారి కోసం ప్రత్యేకంగా ు ంఖఖ ఈూఒఎూ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు.

ఇందులో నాన్ రెసిడెంట్ ఇండియన్ అనే ప్రత్యే ఆప్షన్ ద్వారా యాదాద్రి ఆలయంతో పాటు హైదరాబాద్ నగరంలోని బల్కంపేట్ ఎల్లమ్మ, పెద్దమ్మ గుడి, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, కర్మాన్ ఘాట్ ఆలయాలకు ఎన్ఐఆర్ దాతలు విరాళాలను పంపవచ్చని తెలిపారు.

త్వరలోనే ఈ సేవలను మరిన్ని ఆలయాలకు విస్తరించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కే. జ్యోతి, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, యాదాద్రి ఆలయ ఈవో గీతారెడ్డి, వేములవాడ ఈవో కృష్ణ ప్రసాద్, బాసర ఆలయ ఈవో వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 16: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు గురువారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. ఫస్టియర్‌లో 49 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటించారు. బాలికలు 56 శాతం, బాలురు 42 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఫలితాల కోసం https://tsbie.cgg.gov.in వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు. మార్కుల మెమోలను 17వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ప్రస్తుతం సెకండియర్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం పరీక్షలను ఈ ఏడాది అక్టోబర్ 25 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 4,09,911 మంది, వొకేషనల్ విద్యార్థులు 49,331 మంది హాజరయ్యారు. మొత్తం విద్యార్థుల సంఖ్య 4,59,242 మంది. కాగా జనరల్ విద్యార్థులు 1,99,786 మంది, వొకేషనల్ విద్యార్థులు 24,226 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 2,24,012 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు బోర్డు అధికారులు వెల్లడించారు.

బంగ్లాలో విక్టరీ డే పరేడ్.. హాజరైన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

ఢాకా, డిసెంబర్ 16:: పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించిన 50 ఏళు పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో ఇవాళ విక్టరీ డే పరేడ్‌ను నిర్వహించారు. ఆ పరేడ్‌కు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ వేళ ఆయన గౌరవ వందనం స్వీకరించారు. బంగ్లా రక్షణశాఖ ఈ సందర్భంగా ఏరోబాటిక్స్ విన్యాసాలు నిర్వహించింది. భారత్‌కు చెందిన 122 మంది సభ్యుల త్రిదళాల బృందం కూడా ఆ పరేడ్‌లో పాల్గొన్నది. బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎం అబ్దుల్ హమీద్, ప్రధాని షేక్ హసీనాలు కూడా ఆ పరేడ్‌ను వీక్షించారు. 1971లో జరిగిన యుద్ధంలో బంగ్లాదేశ్ విముక్తి కోసం భారత్ సహకరించింది.

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు రూ. 50 కోట్లు : మంత్రి కేటీఆర్

సంగారెడ్డి, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):: సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు రాబోయే వారం పది రోజుల్లో రూ. 50 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్ వెజ్ మార్కెట్‌కు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏడు వైకుంఠ రథాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గతంలో ఉండేది. కేసీఆర్ సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పట్టణ, పల్లెప్రగతి కార్యక్రమం కింద నిధులు విడుదల చేసి సఫాయి కార్మికులకు నెల నెల జీతాలు చెల్లిస్తున్నాం. గతంలో తక్కువ జీతాలతో కార్మికులు బాధపడేవారు. ఇవాళ రాష్ట్రంలో సఫాయి కార్మికులకు రూ. 12 వేలకు తగ్గకుండా ఇస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

పట్టణ ప్రగతి కింద సంగారెడ్డి పట్టణానికి ప్రతి నెలలో రూ. 15 కోట్ల 30 లక్షలు, సదాశివపేటకు రూ. 7 కోట్ల 95 లక్షలు, జహీరాబాద్‌కు రూ. 16 కోట్ల 9 లక్షల నిధులు చెల్లిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలకు ఇప్పటి వరకు రూ. 66 కోట్ల 12 లక్షలు విడుదల చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రగతి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 142 మున్సిపాలిటీలకు రూ. 3,041 కోట్లు విడుదల చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. సంగారెడ్డి పట్టణంలో ఇవాళ ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు రెండు ఎకరాల స్థలంలో శంకుస్థాపన చేశామని తెలిపారు. దీన్ని రూ. 6 కోట్ల 72 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. 142 మున్సిపాలిటీల్లో రూ. 500 కోట్లతో ఆధునీకమైన వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నాం. గౌరవంగా అంతిమ సంస్కారాలు జరగాలనే ఉద్దేశంతో వైకుంఠధామాలను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేల పట్ల వివక్ష లేదు..

సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేల పట్ల వివక్ష చూపలేదు. సంగారెడ్డి నియోజకవర్గంలో రూ. 550 కోట్లతో ఒక మెడికల్ కాలేజీని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేశారు. జగ్గారెడ్డి అసెంబ్లీలో మెడికల్ కాలేజీ కావాలని అడిగిన వెంటనే ఆ కాలేజీని మంజూరు చేశారు. త్వరలోనే ఈ కాలేజీకి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారు. జీవో 58,59 మళ్ళీ తీసుకొని వచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు. దీనికి సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇండ్లను నిర్మించుకుంటే, వాటిని క్రమబద్ధీకరించేందుకు పరిశీలన చేస్తామన్నారు. పటిష్టంగా అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల్లో సింహభాగం సంగారెడ్డికి వస్తున్నాయి. దీంతో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని కేటీఆర్ చెప్పారు.

ప్రపంచస్థాయి ప్రమాణాలతో మానేరు రివర్ ఫ్రంట్

హైదరాబాద్, డిసెంబర్ 16:కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ప్రాజెక్టు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటోందని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. మానేరు రివర్ ఫ్రంట్ పనుల్లో పురోగతి, డిజైన్ల పరిశీలన, క్షేత్ర స్థాయి పనులకు సంబంధించి ఇరిగేషన్, టూరిజం, డిజైనింగ్ కన్సల్టెన్సీ, జిల్లా ఉన్నతాధికారులతో జలసౌధలో మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

మానేరు రివర్ ఫ్రంట్‌లో ప్రధాన భాగాలైన బారేజ్, లోయర్ ప్రామినాడ్, అప్పర్ ప్రామినాడ్లకు సంబంధించిన డీపీఆర్‌లను అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టుపై క్షుణ్ణంగా

–సీఎం కేసీఆర్ ఆదేశాలతో వేగంగా పనులు
డీపీఆర్ సిద్ధం చేసిన ఉన్నతాధికారులు
వారంలో టెండర్లు పిలిచేందుకు యంత్రాంగం కసరత్తు

సమీక్షించిన మంత్రి గంగుల పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దాదాపు 4 కిలోమేటర్ల మేర వివిధ దశలుగా రూపొందే రిటైనింగ్ వాల్ లోయర్, అప్పర్ ప్రామినాడ్లు, బారేజీ డీపీఆర్ ఫైనల్ అయిన నేపథ్యంలో టెండర్లు పిలవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ. 410 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బోటింగ్, అమ్యూజ్ మెంట్ పార్కులు, వాటర్ స్పోర్ట్స్, పౌంటేన్లు, ఆడిటోరియం, మ్యూజియం, కిడ్స్ ప్లే ఏరియాలు, సీనియర్ సిటిజన్ గార్డెన్స్, ఫ్లవర్ గార్డెన్లు, రాక్ గార్డెన్లు, లేజర్ షోలు, విశాలమైన లాండ్ స్కేపింగ్స్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన తీగల వంతెన నిర్మాణం పూర్తయిందన్నారు. రివర్ బెడ్ నిర్మాణం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో హాస్పిటాలిటీ ఏర్పాట్లు, చిల్డ్రన్ పార్క్స్, వాటర్ పౌంటేన్స్, బోటింగ్, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ ఇతర ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఎన్సీలు మురళీధర్, శంకర్, టూరిజం శాఖ ఈడి శంకర్ రెడ్డి, టీఎన్ టీడీసీ సీఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఎన్ఈ శివకుమార్, ఐఎన్ఐ కన్సల్టెన్సీ డైరెక్టర్ హర్ష్ గోయల్,ఇతర రాష్ట్ర, కరీంనగర్ జిల్లా ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ, మున్సిపల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వరంగల్‌లో జెన్‌ప్యాక్ట్ టెక్ సెంటర్.. మంత్రి కేటీఆర్ హర్షం

హైదరాబాద్, డిసెంబర్ 16:హైదరాబాద్ : వరంగల్‌లో టెక్ సెంటర్ ఏర్పాటుకు జెన్ ప్యాక్ట్ ముందుకొచ్చింది. జెన్‌ప్యాక్ట్ ప్రకటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. జెన్‌ప్యాక్ట్ రాకతో వరంగల్ ఐటీ మరింత బలోపేతం అవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. టైర్ 2 పట్టణాల్లో ఐటీ అభివృద్ధికి సహకరిస్తున్న సంస్థలకు మద్దతు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జెన్‌ప్యాక్ట్ సీఈవో త్యాగరాజన్, వారి బృందానికి కేటీఆర్ అభినందనలు తెలిపారు. టెక్ మహీంద్రా, సయింట్ ఇప్పటికే వరంగల్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. తాజాగా జెన్‌ప్యాక్ట్ రాకతో వరంగల్ అత్యున్నత స్థాయికి ఎదగనుందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇంధనాలపై జీఎస్‌టీ రేటు 18 నుంచి 5 శాతానికి తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:: ఇంధన ధరలు సెగలు రేపుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇథనాల్ కలిసిన పెట్రోల్(ఈబీపీ) కార్యక్రమం కింద ఇథనాల్‌పై ప్రస్తుతమున్న 18 శాతం జీఎస్‌టీ రేటును 5 శాతానికి తగ్గించింది. ఇథనాల్ ధరలు దిగిరావడంతో ఎగబాకుతున్న ఇంధన ధరలను కొంతమేర కట్టడి చేయవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. మరోవైపు ఇథనాల్ కలిసిన పెట్రోల్ ఉత్పత్తులను పెంచేందుకూ కేంద్రం కసరత్తు సాగిస్తోంది.

ఈబీపీ కార్యక్రమం కింద చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను ప్రోత్సాహకరంగా విక్రయించాయి. ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియంలు గత ఏడాది 3672 కోట్ల లీటర్ల ఈబీపీని విక్రయించాయి. ఈబీపీ ద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా చమురు దిగుమతులు తగ్గడం ద్వారా పెద్దమొత్తంలో విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ఇక 2025 నుంచి భారత్‌లో 20 శాతం ఇథనాల్ కలిసిన పెట్రోల్‌నే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నూతన కలెక్టరేట్‌ను పరిశీలించిన ప్రియాంక వర్గీస్

నిజామాబాద్, డిసెంబర్ 16: జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయాన్ని గురువారం సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ పరిశీలించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఆమె పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కలెక్టరేట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

టమాట ధర కిందికి.. రైతన్నల ఆందోళన

విజయవాడ, డిసెంబర్ 16:: గత కొన్ని రోజులుగా ఆకాశన్నంటిన టమాట ధరలు.. మెల్లమెల్లగా పడిపోతున్నాయి. రెండు, మూడు రోజుల్లో ఒకేసారి ధరలు పడిపోవడంతో టమాట రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట కోసేందుకు చెల్లించిన కూలీ డబ్బు కూడా రాకపోవడంతో రైతన్నలు దిగాలు పడిపోయారు. అటు టమాటను తెంపి మార్కెట్‌కు పంపలేక, ఇటు తక్కువ రేటుకు పంటను అమ్ముకోలేక రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల పరిస్థితి ఇలా ఉండగా.. దిగిన ధరలు తమకు అందట్లేదని సామాన్యులు వాపోతున్నారు.

మొన్నటి వరకు కిలో టమాట రూ.70 నుంచి రూ.100 వరకు పలికింది. టమాట కొనాలంటే జనం బేజారయ్యారు. ఒకవైపు వర్షాలు కురవడం.. మరోవైపు మార్కెట్లో పంట లేకపోవడంతో ధర అమాంతం పెరిగిపోయింది. ఇప్పుడు వాతావరణం ప్రశాంతంగా మారడంతో టమాట పంట మార్కెట్‌ను ముంచెత్తుతున్నది. దాంతో ధర ఒకేసారి పడిపోయింది. ప్రస్తుతం కిలో టమాట రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతున్నది. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో టమోటా ఎక్కువగా పండుతుంది. వాతావరణం అనుకూలిస్తేనే లాభం ఉంటుంది. మూడేండ్లుగా అధిక వర్షాలు, వరదలతో ఏపీ టమాట రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎన్నో కష్టాలకోర్చి సాగు చేస్తే.. సరైన ధర అందక రైతులు నష్టాల పాలవుతున్నారు. పెద్ద మొత్తంలో పంట వస్తున్నా.. ఇతర ఉత్పత్తుల తయారీపై దృష్టిసారించకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్లను అందుబాటులో తీసుకొస్తే కొంతమేరకైనా రైతులు లాభపడే అవకాశాలు ఉంఆయి.

ఇస్రోకు రూ.169 కోట్లు కేటాయించిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రైవేట్ భాగస్వామ్యంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను అభివృద్ధి చేస్తున్నది. ప్రైవేటు భాగస్వామ్యంతో వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో చిన్న ఉపగ్రహాలను ద్వారా నింగిలోకి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రమంలో ఎస్ఎస్ఎల్‌వీ ప్రాజెక్టు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.169కోట్లు మంజూరు చేసింది. రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానం కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ సమాధానం ఇచ్చారు. ఎస్ఎస్ఎల్‌వీ ప్రాజెక్ట్ అభివృద్ధి చివరి దశలో ఉందని, వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో తొలి ప్రయోగం నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.మంజూరు చేసిన నిధులు ఎస్ఎస్ఎల్‌వీ ప్రాజెక్టు అభివృద్ధికి వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. 2016 ఏప్రిల్ నుంచి గత ఐదేళ్లలో 27 శాటిలైట్ మిషన్లు, 25 లాంచ్ వెహికిల్ మిషన్లు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు.



చరిత్రలో నేటినిజం

తే॥ అఖిలమ్మను కేళలదుంకి
దిగిన పడుప బడగ మంత్రి దర్శకరటుపై
సుఖ మొసగు చిత్ర మ్రములలో
నఖిలమ్మను ఖ్యాతి గాదెను "నిరజ్ పాండే" !!

(డిసెంబర్ 17 దర్శకుడు నీరజ్‌పాండే పుట్టిన రోజు...)

–రాధశ్రీ
సెల్: 9494481210

జూనియర్ ఇంటర్ -2021 ఫలితాలలో అల్ఫోర్స్ ప్రభంజనం

కరీంనగర్ డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): గురువారం ప్రకటించబడిన జూనియర్ ఇంటర్ 2021 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించారు . యమ్.పి.సి. విభాగములో 470 మార్కులకు గాను మేకల కావేరి 467 , వి . హేమ శ్రీ 467 , ఇ . నవ్యశ్రీ 467 , సిద్రాహైమన్ 467 , ఏ.సాయిప్రణవి 467 మార్కులతో రాష్ట్ర ప్రథమస్థానంలో (స్టేట్ ఫస్ట్) నిలిచారు . యమ్.ఇ.సి. విభాగములో 500 మార్కులకు గాను లక్ష్మీనివాస్ 494 మార్కులతో స్టేట్ ఫస్ట్ గా నిలిచాడు మరియు వి . శ్రీనందిని 492 , జి.శ్రీచక్రిత 492 మార్కులు సాధించారు . బై.పి.సి. విభాగములో 440 మార్కులకు గాను ఆకుల అర్చన 437 , కోలా హరిక 437 , ఇ.సంకీర్తన 435 మార్కులు సాధించారు . సి.యి.సి. విభాగములో 500 మార్కులకు గా కీర్తివిధ్యాధరణి 478 మార్కులు , డి.సాయిప్రసన్న 476 మార్కులు సాధించారు . కొవిడ్ –19 ప్రభావం ఉన్నప్పటికి ఆన్లైన్ ద్వారా ప్రతినిత్యం అద్భుత విద్యాభోదనతో పాటు అన్లైన్ తరగతులు ప్రారంభమైన తరువాత విద్యార్థులను అనునిత్యం పర్యవేక్షించడం ద్వారా ఇంతటి ఘన విజయం సాధించగలిగామని , ఈ సందర్భముగా తెలియజేయుచున్నాను . జూనియర్ ఇంటర్ 2021 ఫలితాలలో అద్భుత మార్కులతో వివిధ విభాగాలలో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మరియు అద్భుత మార్కులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలిపారు

విశ్వ సుందరి కిరీటాన్ని గెలిచిన పంజాబ్ అందాలరాశి హర్నాజ్ కౌర్ సంధూ

(భారత అందాలరాశి హర్నాజ్ సంధూ 'విశ్వ సుందరి-2021' విజేతగా నిలిచిన వేళ అక్షరాభినందనలతో)

ఛండీఘర్‌కు చెందిన 21-ఏళ్ళ అచ్చమైన భారతీయ పంజాబీ అందాలరాశి 'హర్నాజ్ కౌర్ సంధూ' 2021 సంవత్సరానికి విశ్వ సుందరిగా కిరీటం గెలుచుకోవడంతో 21 ఏళ్ళ నిరీక్షణకు తెరపడినట్లు అయ్యింది. ఇజ్రాయిల్ దేశంలోని ఈలియట్ నగరంలో నిర్వహించిన 70వ విశ్వ సుందరి-2021 కిరీటానికి పోటీల్లో 80 దేశాల అందాల మగువలతో తలపడిన భారత విశ్వ సుందరి హర్నాజ్ సంధూ నేడు 'మిస్ యూనివర్స్-2021 (విశ్వ సుందరి-2021)' పోటీలో గెలిచి, మెక్సికన్ విశ్వ సుందరి-2020 'ఆండ్రియ మేజా' చేతుల మీదుగా సగర్వంగా కిరీటం ధరించడం మనందరికీ సంతోషాన్ని కలిగించింది. 1994లో సుస్మితా సేన్, 2000లో ప్రముఖ నటి లారా దత్తా విశ్వ సుందరి కిరీటాన్ని భారత్‌కు అర్జించి పెట్టిన 21 ఏండ్ల తరువాత సంధూ ఈ కిరీటాన్ని మూడోసారి భారత్ పక్షాన నిలిచి గెలవడం విశేషంగా పేర్కొనవచ్చు. విశ్వ సుందరి-2021 పోటీల్లో హర్నాజ్ సంధూ 'వాతావరణ మార్పులు' అనబడే అంశంలో స్పందించి న్యాయనిర్ణేతల మన్ననలు పొందగలిగింది. మిస్ యూనివర్స్ - 2021లో ద్వితీయ స్థానం మిస్ పెరూగ్వే ఆఫ్రికా లలేలా మస్వానె, సెకండ్ రన్నర్-అప్‌గా పెరుగ్వే నదియా ఫెరీరా గెలుచుకుంది. అంతర్ముఖ స్వభావం కలిగిన హర్నాజ్ సంధూ జీవితమంటే గెలుపు ఓటముల సమ్మేళనమని, శ్రమతో సమస్యలను సాధించాలని నమ్ముతూ, 'బాడీ షేమింగ్'తో పాటు పలు అవమానాల చేదు అనుభవాలను కూడా ధైర్యంగా ఎదుర్కొంది. హర్నాజ్ సంధూ జన్మించిన ఏడాది 2000లో లారా దత్తా మిస్ యూనివర్స్-2000 గెలుచుకోగా, తిరిగి 21 ఏళ్ళ తరువాత అదే కిరీటాన్ని 2021లో హర్నాజ్ సంధూ చేజిక్కించుకోవడం యాదృచ్ఛికమే అయినా నిజం కావడం హర్షదాయకం.

03 మార్చి 2000న ఛండీఘర్‌లో జన్మించిన హర్నాజ్ సంధూ మంచి నటిగా, మోడల్‌గా ఇప్పటికే పేరు తెచ్చుకుంది. 176 సెమీ (5ఫీట్ 9 ఇంచ్) ఎత్తు కలిగిన అందాల సుందరి సంధూ విద్యాభ్యాసం ఛండీఘర్‌లోనే జరిగింది. శివాలిక్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యతో ప్రారంభమై, ప్రభుత్వ మహిళా పిజీ కళాశాలలో డిగ్రీతో పాటు ప్రస్తుతం యంబిఏ పూర్తి చేసే ప్రయత్నంలో ఉంది. తన తల్లి గైనకాలజిస్ట్ డా: రూబి, నాటి మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రాను ఆదర్శ మహిళలుగా తీసుకొని ప్రేరణను పొందుతూ, చిన్నతనం నుంచే అందాల పోటీలకు ఆసక్తిని చూపుతూ, 17 ఏళ్ళ వయసు నుంచే అందాల పోటీల్లో పాల్గొంటున్న హర్నాజ్ సంధూ 'మిస్ ఛండీఘర్-2017', 'మిస్ మ్యాక్స్ ఎమర్జింగ్ స్టార్ ఇండియా-2018' కిరీటాలు స్వంతం చేసుకుంది. అనంతర పిజెంట్రీ పోటీల్లో 'ఫెమీనా మిస్ ఇండియా పంజాబ్-2019'తో పాటు 'ఫెమీనా మిస్ ఇండియా' పోటీలకు ఎంపికైన 12 మందిలో చోటు దక్కించుకుంది. ప్రతిష్టాత్మక 'మిస్ దియా -2021' కిరీటాన్ని గెలుచుకునే ప్రయత్నంలో మిస్ బ్యూటిఫుల్ స్కిన్ విజేతగా నిలవడంతో పాటు మిస్ బీచ్ బాడీ, మిస్ బ్యూటిఫుల్ స్మైల్, మిస్ ఫోటోజెనిక్, మిస్ టాలెంటెడ్ ఫైనల్ పోటీల అర్హత సాధించింది మన సౌందర్య రూపం హర్నాజ్ సంధూ.

ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి ఆత్మవిశ్వాసం కావాలని, మన జీవితానికి మనమే నాయకులమని, మన మీద మనకు నమ్మకం ఉండాలనే భావనలను వ్యక్తం చేసిన హర్నాజ్ సంధూ విశ్వ సుందరి-2021 కిరీటానికి అర్హురాలునని రుజువు చేసుకుంది. అద్భుతమైన ప్రసంగాలు, తెలివైన సమాధానాలు, వ్యక్తం చేయడంలో స్పష్టత లాంటి మానసిక అందాలతో పాటు శారీరక సొగసులు ప్రదర్శించిన హర్నాజ్ సంధూ భారతీయ మహిళాశక్తిని విశ్వ వేదికపై పరిచయం చేయడంలో సఫలమైంది. పలు పంజాబీ సినిమాలో నటిగా ఇప్పటికే నిరూపించుకున్న సంధూ, పలు వ్యాపార ప్రకటనల్లో మోడల్‌గా రుజువు చేసుకుంది. అందాల పోటీలను నిర్వహణను విమర్శించే పక్షం కూడా ఉన్న ఈ సమాజంలో ప్రపంచ అందాల పోటీల వేదికపై గెలిచి, వెలిగిన విశ్వ సుందరి-2021 కిరీటధారి హర్నాజ్ కౌర్ సంధూకు భారతీయులందరం శుభాకాంక్షలను తెలియజేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆయుష్ మంత్రిత్వ శాఖ 'హోలిస్టిక్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్' కోసం తాజా సిఫార్సులను జారీ చేసింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి ముప్పు కొనసాగుతుండటంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ 'హోలిస్టిక్ హెల్త్' అనే భావనను తెలియజేస్తూ ఒక సమగ్ర పత్రాన్ని విడుదల చేసింది. 'సంపూర్ణ ఆరోగ్యం మరియు శ్రేయస్సు'పై ప్రజలకు సిఫార్సులు చేస్తూ 'కొవిడ్-19 మరియు లాంగ్ కోవిడ్'-19 సమయంలో నివారణ చర్యలు మరియు సంరక్షణపై దృష్టి సారిస్తాయని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

కోవిడ్-19 అనేది అభివృద్ధి చెందుతున్న వ్యాధి మరియు పోస్ట్ కోవిడ్ సిండ్రోమ్ మరియు లాంగ్ కోవిడ్-19 అని పిలువబడే ప్రాథమిక వ్యాధి యొక్క పరిణామాల అభివృద్ధి ద్వారా వర్గీకరించబడుతుంది. సార్స్-కోవ్-2 నుండి కోలుకుంటున్న రోగులు వారి ప్రాథమిక రోగనిర్ధారణకు చాలా నెలల పాటు నిరంతర మరియు తరచుగా బలహీనపరిచే లక్షణాలతో బాధపడుతున్నారని గమనించబడింది, "అని మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

ఈ నివేదిక సంపూర్ణ ఆరోగ్యం భావనను ముందుకు తెచ్చింది. జీవితం మరియు ఆరోగ్యం యొక్క వివిధ కోణాలను ప్రస్తావించడం ద్వారా ఇది వ్యక్తుల స్వీయ-సంరక్షణను నొక్కి చెబుతుంది. కోవిడ్-19 మరియు లాంగ్ కోవిడ్-19కి సంబంధించి ఆయుష్ నివారణ చర్యలు మరియు సంరక్షణతో ఆరోగ్యకరమైన జీవనశైలి ఆవశ్యకతను నొక్కి చెబుతూ "సంపూర్ణ ఆరోగ్యం మరియు శ్రేయస్సు"పై ఈ సిఫార్సులు రూపొందించబడ్డాయి.

సాధారణ నివారణ చర్యలు, రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులు, స్థానిక రోగ నిరోధక శక్తిని ప్రోత్సహించే మార్గాలతో పాటు ధూమపానం వంటి ఇతర నివారణ కోర్సులను మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసింది.

ఆయుష్ అభ్యాసాలు మరియు స్థానిక/శ్లేష్మ రోగ నిరోధక ప్రతిస్పందనలు, మంచి మరియు బలహీనమైన జీర్ణ అగ్ని (అగ్ని), పోషకాహారం, రోగనిరోధక శక్తి మరియు ఇన్‌ఫెక్షన్‌ల మధ్య సంబంధం మరియు ఆకలి బలానికి సంబంధించి (అగ్ని) ఆహారం యొక్క వర్గీకరణ నిర్వహణ కూడా వీటిలో పొందుపరచబడ్డాయి. సాధారణ ప్రజలకు గరిష్ట అవగాహన మరియు చేరువ కోసం సిఫార్సులు.

కొవిడ్-19 మరియు పోస్ట్/లాంగ్ కోవిడ్-19 కోసం మానసిక ఆరోగ్యం కోసం సిఫార్సులు మరియు మానసిక బలాన్ని (సత్వబల) పెంచే చర్యలు కూడా డాక్యుమెంట్‌లో భాగంగా ఉన్నాయి, ఇవి ఆయుష్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మునుపటి మార్గదర్శకాలు/సలహాలలో లేవు.

మూంగ్ దాల్(ఆకుపప్పు) కిచిడీ మరియు ముద్దా యుషా (మూంగ్ పప్పు సూప్) వంటి తేలికగా జీర్ణమయ్యే ఆహారం (లఘు ఆహార) వంటకాలు జాగ్రత్తగా ఎంపిక చేయబడ్డాయి మరియు సిఫార్సులలో చేర్చబడ్డాయి.

డాక్యుమెంట్‌లో కొవిడ్-19 సమయంలో అభ్యాసం చేయగల యోగా ఆసనాలు చిత్రాలతో పాటు ఉన్నాయి. దానితో పాటు వ్యక్తులను సులభంగా అర్థం చేసుకోవచ్చు.

కొవిడ్-19 నేపథ్యంలో తగిన ప్రవర్తన మరియు ముందు జాగ్రత్త చర్యలకు అనుబంధంగా ఉంటాయి మరియు వాటిని ప్రత్యామ్నాయంగా తీసుకోకూడదు. మాస్క్‌ల వాడకం, హ్యాండ్ శానిటైజేషన్, శారీరక/సామాజిక దూరం, గొలుసును విచ్ఛిన్నం చేయడానికి టీకాలు వేయడం, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం మరియు అన్ని ఇతర సాధారణ ఆరోగ్య సంరక్షణ చర్యలు ఎప్పటికప్పుడు ఆరోగ్య అధికారులు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సూచించబడాలి.

"వివిధ ఆరోగ్యశాఖ అధికారులు (ఆరోగ్యం ఉ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు వివిధ రాష్ట్ర మరియు స్థానిక ఆరోగ్య అధికారులు) జారీ చేసిన అన్ని స్టాండింగ్ సూచనలను పూర్తిగా పాటించాలి మరియు ఆయుష్ మార్గదర్శకాలు ప్రస్తుతానికి "యాడ్ ఆన్"గా నిలుస్తాయి. కోవిడ్ 19 మరియు పోస్ట్/లాంగ్ కోవిడ్-19కి సంబంధించి మేనేజ్‌మెంట్ లైన్" అని డాక్యుమెంట్ పేర్కొంది.

ఇక్కడ సిఫార్సు చేయబడిన మందులు అవసరమైన ఔషధాల జాబితా, ప్రామాణిక చికిత్స మార్గదర్శకాలు, ఆయుర్వేద ఫార్మకోపోయియా ఆఫ్ ఇండియా, ఆయుష్ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలతో పాటు భారతదేశం అంతటా వివిధ ఆరోగ్య అధికారులు జారీ చేసిన ఇతర సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని వాటి ఆధారంగా రూపొందించబడ్డాయి.

కొవిడ్-19 మహమ్మారి అనేది ప్రపంచవ్యాప్తంగా మానవ ఉనికిని ప్రభావితం చేసే అతిపెద్ద ఆరోగ్య సవాలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, సార్స్-కోవ్2 ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 271 మిలియన్లకు పైగా వ్యక్తులకు సోకింది మరియు 5.3 మిలియన్లకు పైగా మరణాలకు ప్రత్యక్షంగా కారణమైంది. భారతదేశంలో ఇప్పటి వరకు 34.7 మిలియన్ల కోవిడ్ -19 ఉద్భవించగా, ఇప్పటివరకు 4.76 లక్షల మంది మరణించారు. భారతదేశంలో 1.34 బిలియన్ల కోవిడ్ వ్యాక్సినేషన్ డోసులు ఇవ్వబడ్డాయి.

ఫలించిన "వరంగల్ తూర్పు" కలెక్టరేట్ కల

వరంగల్, డిసెంబర్ 16: వరంగల్ తూర్పు ప్రజల చిరకాల కల నెరవేరింది. వరంగల్ కు మరో అద్భుతమైన అభివృద్ధికి ముందడుగు పడింది. వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవన సముధాయాలకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నర్సంపేట రోడ్ లోని ఆజాంజాయి మిల్ గ్రౌండ్ స్థలంలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వరంగల్ తూర్పులో సంబరాలు మిన్నంటాయి. వరంగల్ తూర్పులో వరంగల్ జిల్లా పరిపాలనా కార్యాలయం ఏర్పాటు చేయటం పట్ల వరంగల్ కార్పోరేటర్లు ప్రజా ప్రతినిదులు, ముఖ్యనాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసారు.వరంగల్ జిల్లా ఏర్పాటు కావాలనే సంకల్పం,జిల్లా ఏర్పాటై జిల్లా కేంద్రం వరంగల్ తూర్పులో ఏర్పాటైతే గతంలో వెనకబడ్డ ఈ ప్రాంతం ఇప్పుడు అద్భుతంగా అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. చిత్తడిగా మారి అసలు ఇక్కడ ఒక గ్రౌండ్ ఉందా అనే రీతిలో ఉన్న చోట సొంతంగా ముందుకొచ్చి గ్రౌండ్ ను శుభ్రం చేయించారు. ఆ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ల బహిరంగ సభలతో పాటు పలు సభలను నిర్వహించారు. జిల్లా ఏర్పాటు తర్వాత గ్రౌండ్ లో ఉన్న చిన్న చిన్న సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించారు. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం జిల్లా పరిపాలనా కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల ఇవ్వడంతో ప్రజల కల నెరవేరింది. ఎమ్మెల్యే నరేందర్ కృషికి ఫలితం దక్కింది.జిల్లా ఏర్పాటుతో పాటు జిల్లా కేంద్రం వరంగల్ తూర్పులో ఉండటం ద్వారా జిల్లాతో పాటు తూర్పు నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది.ఆజాంజాయి మిల్ గ్రౌండ్ చుట్టూరా పేదల ఇండ్లు ఉంటాయి..అక్కడ ఇప్పుడు వ్యాపారం అభివృద్ధి జరుగుతుంది. వీధి వ్యాపారులు బాగుపడతారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పేదల ఆస్తి విలువ పెరుగుతుంది. రవాణా సౌకర్యం,రవాణా పెరుగుతుంది. పక్కనే ఉన్న ఖిలా వరంగల్ టూరిజం హబ్ గా మారుతుంది. వరంగల్ తూర్పు దిశ దశను ఈ జిల్లా కేంద్రం మార్చనుందనటంలో సందేహం లేదు.

నేరపూర్వక అంశాలలో పరస్పరం శాసనపరమైన సహాయానికి సంబంధించి భారతదేశానికి, పోలండ్‌లకు మధ్య ఒక సంధికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:నేర పూర్వక అంశాల లో పరస్పరం శాసనపరమైన సహాయాని కి గాను భారత గణతంత్ర ప్రభుత్వాని కి మరియు పోలండ్ గణతంత్రాని కి మధ్య ఒక సంధి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ నేర సంబంధి అంశాల లో ఉగ్రవాదం తో ముడిపడిన నేరాలు సహా నేరాల దర్యాప్తు ప్రక్రియ లో, నేరాల తాలూకు ఫిర్యాదు చేయడం లో, నేరాల కు సంబంధించిన విచారణ ను జరిపే ప్రక్రియ లో ఇరు దేశాల సామర్థ్యాన్ని, నిపుణత ను వృద్ధి చెందింప చేయాలి అనే దృష్టి కోణం ఇమిడి ఉంది.

నేర పూర్వక అంశాల లో సహకారం, ఇంకా పరస్పర శాసన సంబంధి సహకారం ల ద్వారా నేరాల దర్యాప్తు లో, నేరాల తాలూకు ఫిర్యాదు చేయడం లో, నేరాల కు సంబంధించిన విచారణ ను జరిపే ప్రక్రియ లో ఉభయ దేశాల యొక్క సమర్థత ను పెంచడాని కి ఉద్దేశించినటువంటిది గా ఈ ఒడంబడిక ఉంది. అనేక దేశాల లో నేరాల కు ఉగ్రవాదం తో లంకె లు ఉంటున్న నేపథ్యం లో, ప్రతిపాదిత ఒప్పందం నేర సంబంధి దర్యాప్తు, ఇంకా విచారణ లలో పోలండ్ తో ద్వైపాక్షిక సహకారాని కి గాను ఒక స్థూలమైనటువంటి న్యాయ స్వరూపాని కి రూపు రేఖల ను అందించనుంది. అంతేకాకుండా ఉగ్రవాద చర్యల కు ఆర్థిక సహాయం అందించేందుకు మళ్ళిస్తున్న నిధుల తో పాటు నేరాని కి ఉపయోగించే సాధనాల ను గురించి ఆరా తీయడం, వాటి చలామణీ ని అడ్డుకోవడం, ఆయా నేర సంబంధి ఉపకరణాల ను స్వాధీనం చేసుకోవడం వంటివి కూడాను ఈ సంధి పరిధి లోకి వస్తాయి.

ఈ ఒప్పంద పత్రాల పైన సంతకాలు చేసి, దీనికి అనుమోదాన్ని ప్రకటించిన అనంతరం భారతదేశం లో ఈ ఒప్పందం నిబంధన లు అమలు లోకి రావడానికి గాను సిఆర్.పి.సి 1973 లోని సంబంధిత నియమావళి కి అనుగుణంగా గజెట్ నోటిఫికేశన్ లను జారీ చేయడం జరుగుతుంది. ఈ గజెట్ నోటిఫికేశన్ ప్రభుత్వ అధికార పరిధి కి లోపల భద్రత రంగం లో అనుసరిస్తున్న విధాన నిర్ణయాల కు మరిన్ని మెరుగులు దిద్దుకోవడాని కి కూడా ఇది దోహదం చేయగలుగుతుంది. మధ్య పరస్పర శాసన సంబంధి సహకారం అనే అంశం లో చైతన్యాన్ని, పారదర్శకత్వాన్ని ఇనుమడింప చేయగలదు.ఇది పోలండ్ కు ప్రమేయం ఉన్నటువంటి నేర పూర్వక కార్యకలాపాల ను పరిష్కరించడం లో భారతదేశాని కి గల దక్షత ను వృద్ధి చేయగలదు. ఈ సంధి గనక ఒకసారి ఆచరణ లోకి వచ్చింది అంటే వ్యవస్థీకృత నేరగాళ్ళు, ఉగ్రవాదులు పని చేసే పద్ధతి తాలూకు లోతుపాతుల ను గురించిన మెరుగైన అవగాహన ను అలవరచుకోవడం లో ఇది కీలక పాత్ర ను పోషించ గలుగుతుంది. తత్ఫలితం గా దేశం లోపల భద్రత రంగం లో అనుసరిస్తున్న విధాన నిర్ణయాల కు మరిన్ని మెరుగులు దిద్దుకోవడాని కి కూడా ఇది దోహదం చేయగలుగుతుంది.

రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సరఫరా చేసిన ఆక్సిజన్ సరఫరా అంశాలపై సమీక్షించిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కోవిడ్ మహమ్మారి ని సమస్యను పరిష్కరించే అంశంలో మెడికల్ ఆక్సిజన్ సరఫరా కీలకంగా ఉంటుందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ అన్నారు. అత్యంత కీలకమైన మెడికల్ ఆక్సిజన్ ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా అయ్యేలా చూడడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సరఫరా చేసిన ఆక్సిజన్ సరఫరా పరికరాలు, వ్యవస్థ (పీఎస్ఏ ప్లాంటులు, యెల్ఎంవో ప్లాంటులు, ఆక్సిజన్ కాన్‌సెంట్రేటర్లు, మెడికల్ గ్యాస్ పైప్‌లైన్) స్థాపన, ప్రారంభం, పనితీరు తదితర అంశాలను శ్రీ రాజేష్ భూషణ్ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఉన్నతాధికారులతో సమీక్షించారు.

పీఎస్ఏ ప్లాంటులు, యెల్ఎంవో ప్లాంటులు, వెంటిలేటర్ల ఆక్సిజన్ కాన్‌సెంట్రేటర్లు, మెడికల్ గ్యాస్ పైప్‌లైన్ వ్యవస్థలు అవసరమైన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడడానికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని అందించిందని ఆయన అన్నారు. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు వీటిని నెలకొల్పి వాటి పనితీరును ప్రతి రోజు సమీక్షించాలని ఆయన సూచించారు. కేంద్రం నుంచి అందిన పరికరాలు/ వ్యవస్థలను జిల్లాలకు పూర్తిగా తరలించి జిల్లా స్థాయిలో ఆరోగ్య సౌకర్యాలను మెరుగు పరచాలని అన్నారు. అందిన పరికరాలు/ వ్యవస్థలను జిల్లాలకు తరలించలేదని కొన్ని రాష్ట్రాల నుంచి, నెలకొల్పిన పరికరాలు/వ్యవస్థలు సక్రమంగా పనిచేయడం లేదని మరికొన్ని రాష్ట్రాల నుంచి సమాచారం అందిందని శ్రీ భూషణ్ అన్నారు. కేంద్రం నుంచి అందిన ప్రతి పరికరం/ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూసేందుకు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, హెచ్ ఎల్ ఎల్(న్పా టెక్ సర్వీసెస్ లిమిటెడ్ సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ తో రాష్ట్ర నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. విద్యుత్, స్థలం లాంటి సమస్యలను సత్వరం పరిష్కరించి తమకు అందిన ఆక్సిజన్ సరఫరా మౌలిక సదుపాయాలు తక్షణం అందుబాటులో వచ్చేలా చూడాలని ఆయన అన్నారు.

దేశంలో తాజా సమాచారం ప్రకారం 3783 ఎంటీ ఆక్సిజన్ ఉత్పత్తి చేయగల 3236 పీఎస్ఏ ప్లాంటులు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు అయ్యాయి. పీఎం కేర్స్ (లక్ష), ఈసీఆర్పీ-ఎఎ (14,000) కింద రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు 1,14,000 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను కేంద్రం అందించింది.

950 యెల్ఎంవో నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, 1374 ఆసుపత్రుల్లో మెడికల్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి ఈసీఆర్పీ-ఎఎ నిధులను విడుదల చేశామని తెలిపారు.

కేంద్రం అందిస్తున్న సహకారంతో దేశీయ ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ గ్యాస్ పైపులైన్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి సాధ్యమైనంత వేగంగా వాటిని ప్రారంభించడానికి రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పీఎస్ఏ ప్లాంటులు పూర్తి స్థాయిలో, సక్రమంగా పనిచేసేలా చూడడానికి అవి ఏర్పాటైన ప్రాంతాల్లో తరచు వాటి మాక్ డ్రిల్‌లను నిర్వహించాలని శ్రీ భూషణ్ అన్నారు. దీనివల్ల ప్లాంటుల పనితీరు మెరుగు పడి, అవసరమైన పరిమాణంలో ఆక్సిజన్ ఉత్పత్తి జరిగి పడకలకు సరఫరా అయ్యేలా చూడవచ్చునని అన్నారు. 2021 డిసెంబర్ నాటికి ఈ డ్రిల్లులను నిర్వహించాలని అన్నారు.

మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు పంపాలని అన్నారు. సమాచారం మేరకు మాక్ డ్రిల్ నిర్వహణ తేదీల్లో పరికరాల పనితీరును తాము ప్రత్యక్షంగా సమీక్షిస్తామని అన్నారు. . పెండింగ్‌లో ఉన్న ఆక్సిజన్ ఆడిట్ నివేదికలను పూర్తి చేసి డిసెంబర్ 2021 చివరి నాటికి నియమించబడిన పోర్టల్ ద్వారా సమర్పించాలని రాష్ట్రాలను ఆదేశించారు.

పీఎస్ఏ ప్లాంట్లు ,ఇతర వైద్య ఆక్సిజన్ సంబంధిత మౌలిక సదుపాయాల నిర్వహణ కోసం సాంకేతిక నిపుణులు మరియు వైద్యుల సామర్థ్యాలను పెంపొందించడానికి మరియు మెరుగుపరచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

నిర్ణీత శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయని రాష్ట్రాలు జిల్లా నైపుణ్యాభివృద్ధి మండలి సమన్వయంతో వాటిని వేగవంతం చేసి డిసెంబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేయాలని కోరారు.

డాక్టర్ మనోహర్ అగ్నానీ, ప్రిన్సిపల్ సెక్రటరీ (హెల్త్), మిషన్ డైరెక్టర్ మరియు అన్ని రాష్ట్రాల పర్యవేక్షణ అధికారులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, పెట్రోలియం సహజవాయువు మంత్రిత్వ శాఖల ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

వ్యక్తిగత వర్క్‌షెడ్ల నిర్మాణం కోసం మహిళా చేనేత పనివారి 100% సబ్సిడీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ముడి సరుకు, ఆధునీకరించిన మగ్గాలు ఉ ఉపకరణాల కొనుగోలు, నమూనా ఆవిష్కరణలు ఉ ఉత్పత్తుల వైవిధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం అర్హులైన చేనేత ఏజెన్సీలు / నేత కార్మికులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. అంతేకాకుండా, వ్యక్తిగత వర్క్‌షెడ్‌లను నిర్మించుకునేందుకు మహిళా నేత పనివారికీ 100% సబ్సిడీని ఇస్తున్నారు.

ప్రత్యేకంగా మహిళా నేత పరివారి కోసం కమ్లాదేవి చటోపాధ్యాయ అవార్డును ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహిళలు సహా చేనేత కార్మికుల కోసం వివిధ ప్రణాళికాపూర్వక చొరవలు, రాయితీ రేట్లతో ముద్రా రుణాలు సహా పలు చర్యలను చేపట్టారు.

చేనేత కార్మికులు నేడు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేందుకు, మహిళా చేనేత పనివారి కోసం, దేశవ్యాప్తంగా చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం దిగువన పేర్కొన్న చర్యలు తీసుకుందిః -

జిఇఎం పోర్టల్లో సుమారు 1.50 లక్షల మంది చేనేతపనివారు నమోదు చేసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు, సంస్థలకు నేరుగా తమ ఉత్పత్తులను అమ్ముకునేలా సాధికారం చేసేందుకు గవర్నమెంట్ ఇ- మార్కెట్ ప్లేస్‌లో నమోదు చేసుకున్న చేనేత పనివారి కోసం చర్యలు తీసుకున్నారు.

ఉత్పత్తిని, మార్కెటింగ్ సామర్థ్యాలను పెంచి, మెరుగైనా ఆదాయాలు వచ్చేలా చూసేందుకు వివిధ రాష్ట్రాలలో 128 చేనేత ఉత్పత్తి కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగింది. రాయితీ రుణం/ చేనేత ముద్రా పథకం కింద దిగువన పేర్కొన్న విధంగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందిః

ఒక్కొక్క చేనేత కార్మికునకిని రుణ మొత్తంలో 20% లేదా గరిష్టంగా రూ. 25,000/
-ఒక్కొక్క చేనేత సంస్థకు గరిష్టంగా రూ. 20.00 లక్షలు (ప్రతి 100మంది చేనేత/ కార్మికులకు) రుణ మొత్తంలో 20%

మూడేళ్ళకు 7% వడ్డీ ఉపసంహరణ

మూడేళ్ళ వరకు రుణాలపై పరపతి హామీ

ఢిల్లీ, ముంబై, వారణాసి, అహ్మదాబాద్, జైపూర్, భుబనేశ్వర్, గువాహతి, కంచీపురంలో ఎన్ఐఎఫ్‌టి ద్వారా డిజైన్ రీసోర్స్ సెంటర్ల ఏర్పాటు.చేనేత రంగంలో నమూనా ఆధారిత శ్రేష్టతను నిర్మించడం, సృష్టించడం కోసం, నమూనా/ ఉత్పత్తి మెరుగుదల అభివృద్ధి కోసం, చేనేత కార్మికులు, ఎగుమతిదారులు, తయారీదారులు, డిజైనర్ల నమూనా కోశాగార అందుబాటును సులభతరం చేయాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగింది.

చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం కోసం, దృశ్య మాధ్యమం ద్వారా అంతర్జాతీయ ప్రదర్శనలను చేనేత ఎగుమతుల ప్రోత్సాహక కౌన్సిల్ (హెచ్ఇపిసి) నిర్వహిస్తోంది. దృశ్య మాధ్యమం ద్వారా 2020-21సంవత్సరంలో 12 చేనేత ప్రదర్శనలను నిర్వహించింది. దీనితోపాటుగా, దేశంలోని వివిధ ప్రాంతాలలో చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను, మార్కెట్ చేసుకుని, అమ్ముకునేందుకు దేశీయ మార్కెటింగ్ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.

ఈ సమాచారాన్ని నేడు లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జౌళి మంత్రిత్వశాఖ సహాయ మంత్రి దర్శనా జర్దోష్ ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.

ఎలక్ట్రిక్ వాహనాల ధర తగ్గదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:వాహనాల్లో అంతర్దహన ఇంజిన్ ధరతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహన ధర సాపేక్షంగా ఎక్కువగా ఉంటుంది. అంతర్దహన ఇంజిన్‌లతో సమానంగా ఎలక్ట్రిక్/హైబ్రిడ్ వాహనాల ధరను అందుబాటులోకి దించడానికి ప్రభుత

ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానంలో నైపుణ్యాభివృద్ధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:స్కిల్ ఇండియా మిషన్ కింద నైపుణ్య అభివృద్ధి ఇంకా నపపారిశ్రామికత్వ మంత్రిత్వ శాఖ దేశంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడానికి ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (ఖఓఐఎజ)ను అమలు చేస్తోంది. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (ఖఓఐఎజ) 3.0 మూడవ దశను 2021 జనవరి 15న మంత్రిత్వ శాఖ ప్రారంభించింది, అభ్యర్థులు ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం / విద్యతో పాటు ఉద్యోగ భూమికలతో పాటు అనేక డిమాండ్-ఆధారిత ఉద్యోగ పాత్రలలో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందేలా చేయడం దీని లక్ష్యం. ప్రాథమిక కంప్యూటర్ విద్య కోసం ఉద్యోగ అవకాశాలు ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంబంధ ఆధారిత సేవల (ఐ-ఎమా) రంగాన్ని ఉద్దేశించి దేశవ్యాప్తంగా 8 లక్షల మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. ఐ-ఎమా కింద కొన్ని ఉద్యోగ పాత్రలు దేశీయ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎ హెల్ప్‌డెస్క్ అటెండెంట్, జూనియర్ డేటా అసోసియేట్, జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్, దేశీయ బయోమెట్రిక్ డేటా ఆపరేటర్, వెబ్ డెవలపర్ మొదలైనవి.

ఈ సమాచారాన్ని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి నపపారిశ్రామికత్వ మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంగా తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు వ్యూహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:గ్రామీణ పేదరికాన్ని పరిష్కరించడానికి మరియు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బహుముఖ వ్యూహాలను అమలు చేస్తోంది. జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం, గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడం, సామాజిక భద్రతను అందించడం వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టింది. గ్రామీణ యువత నైపుణ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భూ ఉత్పాదకతను పెంచడం మొదలైనవి గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాల ద్వారా.. అనగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్), దీనదయాళ్ అంత్యోదయ యోజన ? జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డీఏవై-ఎన్ఆర్ఎల్ఎం), దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ? గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై), ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ? గ్రామీణ (పీఎంఏవై-జీ), ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్ వై), శ్యామ ప్రసాద్ ముఖర్జీ నేషనల్ రూర్బన్ మిషన్ (ఎస్ పీఎంఆర్ఎం) మరియు జాతీయ సామాజిక సహాయ కార్యక్రం (ఎన్ఎస్ఏపీ)), భూ వనరుల శాఖ కార్యక్రమాలు.. అంటే ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (డబ్ల్యూడీసీ-పీఎంకేఎస్ వై) యొక్క వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కింది అన్ని గ్రామీణ అభివృద్ధి పథకాలు సరిగ్గా అమలయ్యేలా చూస్తుంది. కార్యక్రమ ప్రయోజనాలు గ్రామీణ పేదలకు చేరేలా చూసేందుకు పనితీరు సమీక్ష కమిటీ సమావేశాలు, జిల్లా అభివృద్ధి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాలు, నేషనల్ లెవెల్ మానిటర్స్, ఏరియా ఆఫీసర్స్ స్కీమ్స్, కామన్ రివ్యూ మిషన్, కాంకరెంట్ ఎవాల్యువేషన్, ఇంపాక్ట్ అసెస్ మెంట్ స్టడీస్ వంటివి నిర్వహిస్తుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ? గ్రామీణ వంటి కొన్ని పథకాల ద్వారా సామాజిక ఆడిట్ కూడా నిర్వహిస్తారు. పథకాల మూడవ-పక్షం మూల్యాంకనం కూడా క్రమం తప్పకుండా నిర్వహించబడుతుంది. గుర్తించిన వాటిపై తగిన విధంగా చర్యలు తీసుకోబడతాయి. పైన పేర్కొన్న వాటికి అదనంగా, ఆస్తుల జియో-ట్యాగింగ్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ , నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఆధార్ ఆధారిత ఎంఐఎస్ కోసం లావాదేవీ ఆధారిత ఐటీ వ్యవస్థలను ఉపయోగించి పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడానికి కూడా చర్యలు తీసుకోబడ్డాయి. చెల్లింపు వ్యవస్థ , ఉపాధి కోసం గ్రామీణ రేట్లు ఉపయోగించి అంచనా గణన కోసం సాఫ్ట్‌వేర్ మరియు స్వతంత్ర సామాజిక ఆడిట్ యూనిట్ల ఏర్పాటు మరియు అంబుడ్స్‌మన్ నియామకం వంటి చర్యలు కూడా తీసుకున్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నిర్దిష్ట సమీక్షలు కూడా ఎప్పటికప్పుడు చేపట్టబడతాయి. అంతేకాకుండా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారాన్ని అలాగే పథకాల అమలు స్థితిపై మీడియాలో వచ్చే నివేదికలను మంత్రిత్వ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుంది.

ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

శాహ్ జహాన్ పుర్ లో గంగ ఎక్స్ ప్రెస్- వేకు డిసెంబర్ 18 న శంకుస్థాపన చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:గంగ ఎక్స్ ప్రెస్- వే నిర్మాణాని కి 2021వ సంవత్సరం డిసెంబర్ 18 న మధ్యాహ్నం ఒంటి గంట వేళ కు ఉత్తర్ ప్రదేశ్ లోని శాహ్ జహాన్ పుర్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

శీఘ్ర గతి తో కూడిన సంధానాన్ని దేశమంతటా సమకూర్చాలి అన్న ప్రధాన మంత్రి దార్శనికత ఈ ఎక్స్ ప్రెస్- వే నిర్మాణాని కి ప్రేరణ గా ఉంది. 594 కిలో మీటర్ల మేర ఆరు దోవల తో కూడిన ఎక్స్ ప్రెస్- వే ను 36,200 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో నిర్మించడం జరుగుతుంది. మేరఠ్ లోని బిజౌలీ గ్రామ సమీపం లో ఆరంభం అయ్యే ఈ ఎక్స్ ప్రెస్- వే ప్రయాగ్ రాజ్ లోని జుదాపుర్ దాండూ గ్రామం సమీపం వరకు విస్తరించి ఉంటుంది. అది మేరఠ్, హాపుడ్, బులంద్ శహర్, అమ్ రోహా, సంభల్, బదాయూఁ, శాహ్ జాహన్ పుర్, హర్ దోయీ, ఉన్నావ్, రాయ్ బరేలీ, ప్రతాప్ గఢ్, ఇంకా ప్రయాగ్ రాజ్ ల గుండా సాగుతుంది. దీని నిర్మాణ పనులు పూర్తి అయిన మీదట ఇది ఉత్తర్ ప్రదేశ్ లోని రాష్ట్రం లోని పశ్చిమ ప్రాంతాన్ని, తూర్పు ప్రాంతాన్ని కలిపేటటువంటి అతి పొడవైన ఎక్స్ ప్రెస్- వే గా అవుతుంది. వాయు సేన విమానాలు దిగడాని కి, అత్యవసరమైనప్పుడు నింగి కి ఎగరడానికి సాయపడేందుకు 3.5 కిలోమీటర్ ల పొడవు తో ఓ ఎయర్ స్ట్రిప్ ను కూడా శాహ్ జహాన్ పుర్ లో ఎక్స్ ప్రెస్ వే లో భాగం గా నిర్మించడం జరుగుతుంది. ఎక్స్ ప్రెస్- వే వెంబడి ఒక పారిశ్రామిక కారిడార్ ను సైతం నిర్మించాలన్న ప్రతిపాదన ఉన్నది.

పారిశ్రామిక అభివృద్ధి, వ్యాపారం, వ్యవసాయం, పర్యటన సహా ఇంకా అనేక రంగాల కు ఈ ఎక్స్ ప్రెస్- వే ఒక ఉత్తేజాన్ని కూడా అందిస్తుంది. ఇది ఆ ప్రాంతం లో సామాజిక అభివృద్ధి కి, ఆర్థిక అభివృద్ధి కి ఒక పెద్ద దన్ను గా నిలువగలదు.

రుద్రవరంలో ఈ శ్రామ్ ప్రత్యేక నమోదు కార్యక్రమం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రామ్ పథకంలో అసంఘటిత కార్మికుల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉ రిడీ రాంరెడ్డి ,ఎంపీటీసీ

గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్,జిల్లా లేబర్ ఆఫీసర్ ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకం లో వ్యవసాయ కూలీలు , ఉపాధి హామీ కూలీలు ఆటోడ్రైవర్లు , వీధి వ్యాపారులు ఆశ వర్కర్లు , చేనేత కార్మికులు , బండ కార్మికులు , వివిధ రంగాలలో ఉన్న అసంఘటిత కార్మికులు అర్హులని తెలిపారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చక్కెర రంగంలో ప్రస్తుత.. అమలులోగల భారతదేశ విధాన చర్యలపై చక్కెర సంబంధిత డబ్ల్యూటీవో కమిటీ నివేదిక ప్రభావం శూన్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: చక్కెర రంగంలో ప్రస్తుత.. అమలులోగల భారతదేశ విధాన చర్యలపై చక్కెరకు సంబంధించి ప్రపంచ వాణిజ్యం సంస్థ (డబ్ల్యూటీవో) కమిటీ నివేదిక ప్రభావం ఎంతమాత్రం ఉండదు. ఈ మేరకు దేశ ప్రయోజనాలతోపాటు రైతు ప్రయోజనాల పరిరక్షణ కోసం సదరు నివేదికను వ్యతిరేకిస్తూ డబ్ల్యూటీవోలో అప్పీలు దాఖలుకు భారత ప్రభుత్వం ఇప్పటికే తగిన చర్యలు ప్రారంభించింది. కాగా, చక్కెర రంగంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని విధాన చర్యలపై 2019లో ఆస్ట్రేలియా, బ్రెజిల్, గ్వాటెమాలా దేశాలు ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా చెరకు ఉత్పత్తిదారులకు భారత్ ఇస్తున్న మద్దతు డబ్ల్యూటీవో అనుమతించిన పరిమితులను ఉల్లంఘించినట్లు ఆ దేశాలు ఆరోపించాయి. అంతేకాకుండా చక్కెర కర్మాగారాలకు నిషేధిత ఎగుమతి రాయితీలను కూడా భారత్ ఇస్తున్నదని అవాస్తవ ఆరోపణ చేశాయి.

ఈ నేపథ్యంలో డబ్ల్యూటీవో నియమించిన కమిటీ 2021 డిసెంబరు 14న ఇచ్చిన నివేదికలో చెరకు పండించే రైతులకు, ఎగుమతిదారులకు మద్దతుగా మన దేశం అమలు చేస్తున్న పథకాలకు వ్యతిరేకంగా పూర్తి అవాస్తవాలను నివేదించింది. అయితే, డబ్ల్యూటీవో కమిటీ నివేదించిన అంశాలు భారత్‌కు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావు. కమిటీ పేర్కొన్న అంశాలు అహేతుకమైనవే కాకుండా డబ్ల్యూటీవో నిబంధనలకు ఏమాత్రం అనుగుణంగా లేవు. తనకు శించిన కీలక అంశాలను శోధించే బాధ్యతను సదరు కమిటీ పూర్తిగా విస్మరించింది. అంతేగాక ఫిర్యాదుదారీ దేశాలు ఆరోపిస్తున్నట్లుగా ఎగుమతి రాయితీలపై నివేదికలో పేర్కొన్న అంశాలు తర్కానికి, హేతుబద్ధతకు ఏమాత్రం పొసగని విధంగా ఉన్నాయి. అందుకే తన చర్యలు తనకుగల బాధ్యతలకు తగినట్లుగానే కాకుండా డబ్ల్యూటీవో ఒప్పందాల పరిధిలోనే ఉన్నాయని పూర్తిగా విశ్వసిస్తున్నట్లు భారత్ స్పష్టం చేస్తోంది.

వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు కలిగిన ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రగామి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే అంశంలో ప్రపంచ లో భారతదేశం అగ్రగామి గా ఉండటానికి అవకాశం ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. దుబాయ్ లో జరుగుతున్న ఎక్స్పో 2020లో భారత పెవిలియన్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ చంద్రశేఖర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, అంకిత భావంతో పనిచేసే మానవ శక్తి శాసిస్తాయని అన్నారు. వీటిని మధ్యప్రాచ్యం, ఎమిరేట్స్ తో సహా అన్ని దేశాలకు అందించే అంశంలో భారతదేశం క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

భారతదేశం-యుఎఇ మధ్య సంబంధాలు పటిష్టంగా ఉన్నాయని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. "భారతదేశం మరియు ఎమిరేట్స్ వాణిజ్యం మరియు పెట్టుబడి రంగాల్లో బలమైన సంబంధాన్ని కలిగి ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఆర్థిక శ్రేయస్సు మరియు అవకాశాలను సృష్టించడానికి ఈసంబంధాలు దోహదప డతాయి. ముఖ్యంగా కోవిడ్ అనంతర కాలంలో ఆర్థికాభివృద్ధి సాధించడానికి అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అభివృద్ధి సాధించడానికి అవకాశం కలుగుతుంది.' అని ఆయన అన్నారు. ఎక్స్పో లో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్ ప్రాధాన్యతను శ్రీ చంద్రశేఖర్ వివరించారు. ' తన దేశ ప్రజలకు అవకాశాలను అందించడానికి, అభివృద్ధి పథంలో పయనించడానికి భారతదేశం చేస్తున్న కృషికి ఈ పెవిలియన్ అద్దం పడుతుంది. భవిష్యత్తులో మెరుగైన, శాంతియుత మరియు సంపన్నమైన ప్రపంచాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని దేశాలతో కలిసి పనిచేయడానికి భారతదేశం సిద్ధంగా ఉంది.' అని మంత్రి అన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధ భారత దేశ నిర్మాణానికి ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలకు ప్రతిబింబంగా ఈ పెవిలియన్ నిలుస్తుందని అన్నారు. పెట్టుబడులతో భారతదేశానికి రావాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులను శ్రీ చంద్రశేఖర్ ఆహ్వానించారు. కోవిడ్ మహమ్మారి తరువాత భారతదేశ సామ ర్థ్యం, విపత్తులను ఎదుర్కొని అభివృద్ధి సాధిం చడానికి ప్రభుత్వం, దేశ ప్రజలు చేసిన కృషిని ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. వృద్ధి సాధిస్తున్న భారతదేశం భవిష్యత్తులో మెరుగైన, శాంతియుత మరియు సంపన్నమైన ప్రపంచాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో క్రియాశీలక పాత్ర పోషించాలన్న పట్టుదలతో పనిచేస్తున్నదని మంత్రి అన్నారు. అభివృద్ధి సాధించడానికి అపారమైన అవకాశాలు కలిగి ఉన్న భారత దేశానికి పెట్టుబడులతో రావాలని మధ్య ప్రాచ్యం దేశాలతో సహా అన్ని దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను ఆయన కోరారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ కోసం భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

దుబాయ్ ఎక్స్పో 2020 లో జర్మనీ, అమెరికా ఏర్పాటు చేసిన పెవిలియన్‌లను ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ సందర్శించారు.

సాంప్రదాయ ఔషధాలను ఉపయోగించి పోషకాహార లోపానికి పరిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆయుష్ ఆధారిత ఆహారం మరియు జీవనశైలిని ప్రోత్సహిస్తోంది. "సుపోషిత్ భారత్" (పోషణ భారత్) అంతిమ లక్ష్యాన్ని సాధించడానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేస్తోంది. ఆయుష్ పద్ధతులు, సూత్రాలతో పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి కుపోషన్ ముక్త్ భారత్ కోసం ఆయుష్ ఆహార వినియోగ సలహా.అనే మార్గదర్శకాన్ని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర/యుటి ప్రభుత్వాలకు ఈ మార్గదర్శకాలను పంపారు.

మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ సంస్థలు/పరిశోధన కౌన్సిల్‌లు, అన్ని రాష్ట్ర/యుటి ఆయుష్ విభాగాల ద్వారా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించిన పోషణ్ అభియాన్ కింద పోషణ్ మాహ్, పోషణ్ పఖ్వాడా వేడుకల్లో మంత్రిత్వ శాఖ పాల్గొంది.ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ సంస్థలు ఔషధ మూలికల పోషణ్ ఉద్యాన్ (న్యూట్రి-గార్డెన్), వివిధ ఆయుర్వేద ఆహార వంటకాలను వివరించే బ్రోచర్, ఆరోగ్యకరమైన ఆహారాలు తినడానికి సిద్ధంగా ఉన్న వివిధ వినూత్న వంటకాలను ప్రదర్శించే ఆయుర్వేద ఫుడ్ ఎక్స్‌పో వంటి అనేక కార్యకలాపాలను చేపట్టాయి.

మహిళలు, పిల్లలకు సంపూర్ణ పోషకాహార సంరక్షణ అందించడం కోసం ఉమ్మడి చట్రాన్ని రూపొందించే లక్ష్యంతో కలిసి పనిచేయడానికి 20.09.2020న మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో, ఆయుష్ మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది.

జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013లోని షెడ్యూల్ ఎఎ ప్రకారం నిర్ణయించిన పోషకాహార ప్రమాణాల సవరణలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆహారం, ప్రజాపంపిణీ శాఖకు ఇన్‌పుట్‌లను అందించింది. ఈ సమాచారాన్ని ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

గవర్నర్ బిశ్వభూషణ్ దంపతులను కలిసిన సీఎం జగన్ దంపతులు

అమరావతి, డిసెంబర్ 16:సీఎం జగన్ దంపతులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా రాజ్ భవన్ లో జగన్ దంపతులకి గవర్నర్ , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా రాజ్ భవన్ సంయుక్త కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు. కొన్నిరోజుల క్రితం గవర్నర్ దంపతులు కోవిడ్ బారిన పడ్డారు. దీంతో వారు హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. చికిత్స అనంతరం విజయవాడకు చేరుకున్నారు.

ఈ నేపథ్యంలో సీఎం జగన్ దంపతులు.. గవర్నర్ దంపతులను కలిసి.. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని గవర్నర్ కు ముఖ్యమంత్రి సూచించగా ?..రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నామని గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు తలశిల రఘురామ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, విజయవాడ నగర పోలీస్ కమషనర్ కాంతి రాణా టాటా, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రమణ్యం, రాజ్ భవన్ ఉప కార్యదర్శి సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ కార్డుతో ఆధార్ లింక్

బోగస్ కార్డులను నిర్మూలించేందుకే లింక్ స్వచ్ఛందం.. ప్రజల ఇష్టం ఓటరుగా నమోదుకు 4 కటాఫ్ తేదీలు బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: నకిలీ ఓటరు కార్డులను నిరోధించడం కోసం ఓటర్ కార్డుతో ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ప్రజా ప్రాతినిధ్య చట్టంలో సవరణలు చేయనుంది. దీనికి సంబంధించిన బిల్లుకు బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తాజా బిల్లు ప్రకారం.. ఓటర్ కార్డుతో ఆధార్ లింక్ అనేది స్వచ్ఛందం.

ప్రజలు ఇష్టమైతే లింక్ చేసుకోవచ్చు. లేకపోతే లేదు. ఒకే వ్యక్తి పేర వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఓటరు కార్డులు ఉండటంపై చాలా కాలం క్రితమే ఎన్నికల సంఘం(ఈసీ) దృష్టిసారించింది. బోగస్ కార్డుల నిరోధానికి ఓటర్ కార్డును ఆధార్‌తో లింక్ చేయాలని నిర్ణయించింది. దీనిని సుప్రీం కోర్టు తప్పు పట్టింది. ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయకుండా ఆధార్ నంబర్లు సేకరించడానికి ఈసీకి అధికారం లేదని స్పష్టం చేసింది. దీంతో చట్ట సవరణ చేయాలని కేంద్రప్రభుత్వానికి ఈసీ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలోనే తాజా బిల్లు తెచ్చారు.

ఓటర్ జాబితాలో పేరు నమోదుకు ఏటా నాలుగు కటాఫ్ తేదీలు ఉండేలా కేంద్రం వెసులుబాటు కల్పించింది. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1లను కటాఫ్ తేదీలుగా పేర్కొంది. సర్వీస్ ఓటర్లకు సంబంధించిన నిబంధనలు కూడా మార్చివేశారు. రక్షణ రంగంలో పనిచేసేవారు పురుషులా, స్త్రీలా అన్నది సంబంధం లేకుండా వారి భాగస్వాములను సర్వీస్ ఓటర్లుగా పరిగణించనున్నారు. దీని కోసం చట్టంలో 'భార్య' అన్న స్థానంలో 'భాగస్వామి' అని మార్చారు. దేశంలో సెమికండక్టర్ల ఉత్పత్తిని మెరుగుపర్చేందుకు రూ. 76,000 కోట్ల ప్రోత్సాహక విధానానికి బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భీమ్-యూపీఐ, రూపే డెబిట్ కార్డుల ద్వారా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి రూ.1300 కోట్లతో ఇన్సెంటివ్ పథకానికి బుధవారం కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది.

స్కూల్ వార్షిక వేడుకలో విషాదం.. నలుగురు పిల్లలు మృతి

సిడ్నీ: స్కూల్ వార్షిక వేడుకలో విషాదం జరిగింది. బలమైన గాలులకు జంపింగ్ క్యాస్టల్ ఒక్కసారిగా గాల్లోకి ఎగిరింది. దీంతో అందులో ఆడుతున్న నలుగురు పిల్లలు ఎత్తు నుంచి కిందపడి మరణించగా పలువురు చిన్నారులు గాయపడ్డారు. ఆస్ట్రేలియాలోని టాస్మానియా రాష్ట్రంలో ఈ విషాద ఘటన జరిగింది.

బుధవారం ఉదయం డెవాన్‌పోర్ట్‌లోని హిల్‌క్రెస్ట్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కొందరు పిల్లలు గాలితో నింపిన కోటపైకి ఎక్కి ఆడుతున్నారు. ఇంతలో గాలి పెద్దగా వీయడంతో అది పది మీటర్ల ఎత్తుకు లేచింది. ఈ నేపథ్యంలో ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు పది మీటర్ల ఎత్తు నుంచి కింద పడి చనిపోయారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో నలుగురు చిన్నారుల పరిస్థితి సీరియస్‌గా ఉన్నదని అధికారులు తెలిపారు.

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి స్కాట్ మారిసన్ ఈ ఘటనపైగ్రాంతి వ్యక్తం చేశారు. హృదయ విదారక సంఘటనగా అభివర్ణించారు. 'ఆ చిన్న పిల్లలు అప్పటి వరకు వారి కుటుంబాలతో కలిసి సరదాగా గడిపారు. ఏడాది చివరి సమయంలో ఇది చాలా భయంకరమైన విషాదానికి దారి తీసింది. అందరి హృదయాలను కలిచివేసింది' అని మీడియాతో అన్నారు. కాగా, ఈ ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

గత పదేళ్ళలో ఆర్ అండ్ డి మీద స్థూల వ్యయం పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:గడిచిన పదేళ్ళ కాలంలో పరిశోధన, అభివృద్ధి మీద స్థూల వ్యయమ్ దాదాపు మూడు రెట్లు పెరిగిందని కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర ప్రతిపత్తి), ప్రధాని కార్యాలయ సహాయ మంత్రి, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు విద్యుత్, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు.

లోక్ సభలో అడిగిన ఒక ప్రశ్నకు ఆయన ఈ రోజు ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. పరిశోధన, అభివృద్ధి మీద చేసే వ్యయాన్ని స్థూలజాతీయోత్పత్తిలో కొంత శాతంగా నిర్దేశించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ రంగం పరిశోధన, అభివృద్ధి మీద పెట్టే ఖర్చును కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పెట్టే ఖర్చుగా లెక్కించటానికి అవకాశం కల్పించామన్నారు. టెక్నాలజీ వ్యాపారపు ఇన్క్యూబేటర్లలోనూ, పరిశోధనలు చేపట్టే సంస్థలకు విరాళంగా, జాతీయ పరిశోధనా లేబరేటరీలకు విరాళంగా ఇచ్చినా వాటిని కార్పొరేట్ సామాజిక బాధ్య నిధులుగానే పరిగణిస్తామని మంత్రి వెల్లడించారు.

ప్రైవేట్ రంగం పరిశోధన, అభివృద్ధి మీద పెట్టుబడి పెట్టేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదన్నారు. ప్రైవేట్ రంగం ఆలా పెట్టుబడి పెట్టటానికి ప్రోత్సాహకాలు ఇవ్వటం, శాస్త్ర, సాంకేతిక, నవకల్పనలలో వ్యాపారాన్ని సులభతరం చేసే పనులకు ప్రోత్సాహమివ్వటం, కొనుగోళ్ళకు సులువైన మార్గాలు కల్పించటం, సహకార ఒప్పందాలకు మార్గాలు సుగమం చేయటం. ప్రభుత్వ-ప్రైవేత్ భాగస్వామ్యమ్ తదితర హైబ్రిడ్ విధానాలకు నిధులు సమకూర్చటం లాంటి ప్రభుత్వ చొరవలను ప్రస్తావించారు.

ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్ వై) రోడ్ల నాణ్యత నియంత్రణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్ వై) కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం, రహదారి పనుల నాణ్యతను నిర్ధారించడం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. నాణ్యత నియంత్రణపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సాధారణ మార్గదర్శకాలను జారీ చేసింది. అంతేకాకుండా పని స్థాయిలో నాణ్యత నియంత్రణ ప్రక్రియలను నియంత్రించడానికి గ్రామీణ రహదారుల కోసం నాణ్యత హామీ పై హ్యాండ్‌బుక్‌ను సూచించింది.

పీఎంజీఎస్ వై కింద నాణ్యమైన రహదారి పనుల నిర్మాణం మరియు రహదారుల మన్నికను నిర్ధారించడానికి మూడు-అంచెల నాణ్యత నియంత్రణ యంత్రాంగం ఉంది. మొదటి శ్రేణి కింద.. ఫీల్డ్ లాబొరేటరీలో మెటీరియల్ మరియు పనితనంపై తప్పనిసరి పరీక్షల ద్వారా ప్రక్రియ నియంత్రణను నిర్ధారించడానికి ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ యూనిట్లు (పీఐయూలు) అవసరం. రెండవ శ్

విజయ్ దివస్ సందర్భంగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):భారత్ సైన్యం 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం లో సాధించిన విజయానికి గుర్తుగా ప్రతీ సంవత్సరం డిసెంబర్ 16 న జరుపుకునే విజయ్ దివస్ సందర్భంగా ఇట్టి యుద్ధం లో మరణించిన అమరవీర సైనికుల కు నివాళి గా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణం లో 2ని రన్ నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం వద్ద వీర సైనికుల కు కొవ్వొత్తులతో నివాళుల అర్పించటం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగానికి వెనకాడని ప్రతీ ఒక్కరికి పాదాభివందనాలు తెలుపుతూ,1971 లో పాకిస్తాన్ తో యుద్ధం లో భారత సైన్యం విజయం తో దేశం మొత్తం ప్రతీ సంవత్సరం డిసెంబర్ 16 న ఈ విజయ్ దివస్ జరుపుకోవటం జరుగుతుంది అని ప్రస్తుత మరియు రాబోవు తరాలకు యుద్ధ విజయం,సైనికుల ప్రాణ త్యాగం గురించి తెలపాల్సిన బాధ్యత వుంది అని,ప్రజలకు ఈ విజయ్ దివస్ గురించి అవగాహన కల్పించాలి అని మరియు ఈ యుద్ధ విజయానికి నేటితో 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డు లో 2ని రన్ నిర్వహించడం జరిగింది అని,దేశం రక్షణ కోసం ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి అని, యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం నా బాధ్యత గా సైనికుల ను తయారు చేస్తున్నానని,దేశం కోసం అసువులు బాసిన ప్రతీ వీరసైనికునికి వందనాలు తెలిపారు, అనంతరం క్రొవ్వొత్తులతో యుద్ధం లో మరణించిన సైనికులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆర్మీ ఉద్యోగం కోసం యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):చలి తీవ్రత పెరుగుతుంది కాబట్టి వేములవాడ పట్టణం లోని దేవాలయం వద్ద గల యాచకులకు మరియు పట్టణం లో అక్కడక్కడా రోడ్డు పక్కన వున్న అభాగ్యులకు 100 దుప్పట్లు వరకు పంపిణీ చేయటం జరిగింది అని, ఎవరికి తోచిన సహాయం వారు అందించి అబాగ్యులను ఆదుకొని మానవత్వం చాటుకోవాలి మరియు ఫౌండేషన్ కి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం ను వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ యువతను ప్రోత్సహిస్తూ, సమాజ సేవలో భాగం చేస్తూ వారి ఉన్నత భవిష్యత్తు కోసం పాటు పడుతున్న కానిస్టేబుల్ రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా 216 రోజులుగా నిత్యాన్నదాన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):మైవేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న నిత్యాన్నదానకార్యక్రమం గురువారం నాటికి 216 రోజులకు చేరుకుంది. దాతల సహకారంతో నిత్యాన్నదాన కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ×నేటి అన్నదాన కార్యక్రమం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు, పార్కింగ్ స్థలంలో, భీమేశ్వరాలయం ముందు ఉన్న యాచకులకు , అన్నర్థులకు మొత్తం 80 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమం ×216× రోజులుగా దాతల సహకారంతో నిరంతరాయంగా నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. నిత్యాన్నదానం చేస్తున్న క్రమంలో గురువారం అన్నదాతలుగా నగబోతు రవీందర్, రొక్కం నర్సింహారెడ్డి, జువ్వాడి వెంకటేశ్వరరావు, కీ.శే.కొనమ్మగారి రామలక్ష్మి గారి జ్ఞాపకార్థంగా వీరి కుమారుడు కొనమ్మగారి కృష్ణ, మెరుగు రఘు, బొద్దుల వెంకటస్వామి, వరంగల్ గారికి జ్ఞాపకార్థంగా వీరి కూతురు శోభారాణి మరియూ వారి కుటుంబ సభ్యులు× అందించిన విరాళాలతో నేటి అన్నదానం నిర్వహించడం జరిగింది. అన్నదాత సుఖీభవ. అన్నదానానికి విరాళాలు అందించిన ప్రతీఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

దాతలుచేస్తున్న సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమం లక్ష్యంతో ముందుకు సాగడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. .ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, జూలపెల్లి రాజు, భస్మాంగి బస్వరాజు, కొప్పుల హనుమాన్ , చల్లా సత్తయ్య ప్రతాప నటరాజు తదితరులు పాల్గొన్నారు.

జమియతుల్ ఉలేమా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముఫ్తి ఏతేమాధుల్ హఖ్ నియామకం.. పలువురు హర్షం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి):జమియతుల్ ఉలేమా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కరీంనగర్ నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు, మదీన మస్జిద్ ఇమామ్ ముఫ్తి మహమ్మద్ ఏతేమాధుల్ హఖ్ ఖాస్మి నియమితులయ్యారు. ఈమేరకు హైదరాబాద్ లో బుధవారం జరిగిన దక్షిణ భారత స్థాయి జమియతుల్ ఉలేమా ప్రత్యేక సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ అర్షద్ మదని ఆదేశాలు జారీచేశారు. ముఫ్తి ఏతేమాధుల్ హఖ్ ఖాస్మి కరీంనగర్ ఉమ్మడి జిల్లా జమియతుల్ ఉలేమా అధ్యక్షుడిగా గత కొద్ది సంవత్సరాలుగా కొనసాగుతూ నగరంలో.. జిల్లాలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరోనా మొదటి దశ లాక్డౌన్ లో, రెండో దశ లోను పేదవారికి వేలాది మందికి నిత్యావసర సరుకులను ఉచితంగా అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో మౌళిక వసతుల కల్పన, ఇమామ్ లకు దాతల సహకారంతో గౌరవ వేతనం అందిస్తున్నారు. ప్రస్తుతం పేదవారికి తక్కువ ఖర్చుతో అంబులెన్స్ సర్వీస్ ను అందుబాటులో తెచ్చారు. ముఫ్తి ఏతేమాధుల్ హఖ్ నియామకంపై మౌలానా ఉమర్ ఫారూఖ్, ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, సదర్ ఖాజి మంఖబాత్ శాఖాన్, హాఫిజ్ జియఉల్లాహ్ ఖాన్, హాఫిజ్ వసిముద్దీన్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలొద్దిన్, హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్, లయిఖ్ రహ్మాన్, మౌజ్జమ్ హుస్సేన్ ఫైజి, ఫరీదుద్దీన్ అంజత్, ముఫ్తి షాదాబ్ తఖీ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర నిర్మాణోద్యమ కరపత్రాల శీర్షికలు - వైవిధ్యం

ఉపోద్ఘాతం

ప్రధాన అంశం యొక్క సంక్షిప్త సారాంశాన్నే శీర్షిక అంటారు. ఏ సాహిత్య ప్రక్రియకైనా శీర్షిక ఉంటుంది. ఆ శీర్షిక రచనలోని సారాంశాన్ని ఎత్తిపడుతూ, పాఠకులను తనవైపు తిప్పుకునే ప్రాథమిక కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ఉంటుంది. పుస్తకానికి కవర్ పేజీ(అట్టమీది బొమ్మ) ఎంత ముఖ్యమో, రచనకు శీర్షిక అంతే ముఖ్యం.

'శంకర నారాయణ తెలుగు - ఇంగ్లీష్ నిఘంటువు'లో శీర్షిక అనే పదానికి 'ఘ ష్టవశ్రీఎవ్, ఘ ష్ట్రు' అనే అర్థాలున్నాయి. ఆంగ్ల భాషానుసారం వాటికి వరుసగా శిరస్త్రాణము, టోపి అని అర్థ వివరణ. శిరస్త్రాణము అయినా, టోపి అయినా తలపైన పెట్టుకునేవి. అంటే రచన తలభాగం మీద ఉండేది శీర్షిక అని వీటి ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు. అలాగే వివిధ నిఘంటువుల్లో శీర్షిక అనే మాటకు ఉన్న అర్థాల్ని పరిశీలిద్దాం. రవ్వా శ్రీహరిగారి 'శ్రీహరి నిఘంటువు తెలుగు-తెలుగు'లో "ఏదేని ఒక అంశమునకు దాని సారమును తెలియజేయుచు ప్రారంభమున వాడబడు సంగ్రహమైన మాట" అని ఉన్నది. జి.ఎన్.రెడ్డిగారి 'తెలుగు నిఘంటువు తెలుగు-తెలుగు'లో "వ్యాసము మొదలగు వానికుంచు పేరు" అని ఉన్నది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి 'ఆంధ్ర-తమిళ-కన్నడ త్రిభాషా నిఘంటువు'లో "విషయసూచక పదము" అని ఉన్నది. వీటన్నింటినీ సంగ్రహిస్తే, రచన సారాంశాన్ని వ్యక్తం చేస్తూ, రచన ప్రారంభంలో, రచనకు పెట్టిన పేరునే శీర్షిక అని చెప్పవచ్చు.

1. ఉత్తమ శీర్షిక లక్షణాలు

రచనలకు శీర్షికలు ఎన్నైనా పెట్టవచ్చు, అందులో కొన్ని మాత్రమే ఉత్తమ శీర్షికలుగా నిలబడతాయి. ఉదాహరణకు యాభై సంవత్సరాల కింద విశాఖ విద్యార్థులు, శ్రీశ్రీ షష్టిపూర్తి సభలో పంచిన కరపత్రం శీర్షిక, 'రచయితలారా మీరెటువైపు?'. తెలుగు సాహిత్య దిశను మార్చిన ఈ కరపత్రానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో దాని శీర్షికకూ అంతే ప్రాధాన్యం ఉన్నది. కారణం రష్యాలో అక్టోబర్ విప్లవ కాలంలో ప్రపంచ ప్రఖ్యాత రచయిత మాక్సిం గోర్కీ ఆనాటి సాహితీవే త్తలకు 'రచయితలారా మీరెటువైపు?' అని విసిరిన సవాల్ అది. సరిగ్గా ఆ మహా రచయిత వాడిన మాటలనే తెలుగులో వెలువడిన ఆ చారిత్రక కరపత్రానికి పెట్టారు. ఈనాటికీ ప్రజా ఉద్యమ సాహిత్య సంఘాలు ఆ శీర్షికను మళ్లీమళ్లీ వినియోగించుకోవడం పరిపాటి. కనుక శీర్షికలందు ఉత్తమ శీర్షికలు వేరు. అయితే, ఏది ఉత్తమ శీర్షిక అనిపించుకుంటుంది అని పరిశీలించినప్పుడు స్థూలంగా దానికి 6 లక్షణాలు ఉండడం అవసరం. వాటిని ఒకసారి పరిశీలిద్దాం.

1.1. ఆకర్షణీయం

ఏ రచననైనా పాఠకులు చదవాలంటే, వారిని ముందుగా ఆకర్షించాల్సింది శీర్షిక. కనుక అది తప్పనిసరిగా ఆకర్షణీయంగా ఉండాలి. రచనలో ఉండే వస్తువును తెలుసుకోవడం కోసం చదివే పాఠకులు ఉంటారు. అట్లే, వస్తువు తెలవకున్నా, దానికి ఉన్న శీర్షికను చూసి, ప్రభావితులై, ఆశ్చర్యచకితులై రచనను చదివేవారూ ఉంటారు. వస్తువును తెలుసుకోగోరేవారు ఎలాగూ రచనను చదువుతారు. కానీ వారు కాకుండా, ఏదో యధాలాపంగా చదివేవారిని కూడా రచనను చదివించేలా చేయడం, వస్తువులోకి తీసుకెళ్లడం రచయిత బాధ్యతల్లో ఒకటి. కనుక బాధ్యతెరిగిన రచయితలు శీర్షిక ఆకర్షణీయంగా పెట్టినప్పుడు, సాధారణ పాఠకులు కూడా 'ఇదేదో కొత్తగా / వింతగా / ఆసక్తికరంగా ఉందే, తెలుసుకుందాం' అనే పూనికలోకి వెళ్తారు. తద్వారా సదరు రచనను ఆసాంతం చదివి, రచనలోని మౌలిక విషయాన్ని తెలుసుకుంటారు. కనుక ఉత్తమ రచనకు ఉత్తమ శీర్షిక పెట్టినప్పుడే రచయిత ఉద్దేశ్యించిన లక్ష్యం పాఠకులను చేరుతుంది.

1.2. నమ్మశక్యం

శీర్షిక వాస్తవదూరం కాకూడదు. రచనలోని సారాంశాన్ని ఎంత సృజనాత్మకంగా చెప్పినప్పటికీ అది సత్యదూరం కాకుండా, ఆకట్టుకునేలా ఉండాలి. అప్పుడే పాఠకులు ఆసక్తితో రచనలోకి వెళ్తారు. శీర్షిక నమ్మశక్యంగా ఉండాలన్నప్పుడు, దాని స్థూలార్థం ఏమిటంటే వాస్తవికతకు దూరంకాని కల్పన ఉండొచ్చుగానీ, కేవల కల్పన ఉండకూడదు.

1.3. సులభగ్రాహ్యం

రచన ప్రధాన ఉద్దేశ్యం, రచయిత భావాలను ఇతరులకు చేరవేయడం. దాని కర్తవ్యం నెరవేరాలంటే రచయిత లక్ష్యిత పాఠకులను ఉద్దేశ్యంలో ఉంచుకునే భాషాపరమైన జాగ్రత్తలు తీసుకుని రచన చేయడం చాలా ముఖ్యం. అదెంత ముఖ్యమో రచన శీర్షిక కూడా అంతే ముఖ్యం. ఏ రకమైన పాఠకులనైనా రచన ఆకర్షించాలంటే, ముందు వారికి అది అర్థం కావాలి. అర్థం కావాలంటే అర్థమయ్యే విధంగా రాయాలి. కనుక ఉత్తమ శీర్షిక లక్షణాల్లో ఒకటి సులభగ్రాహ్యంగా ఉండడం.

1.4. కర్తృర్థకం

శీర్షిక ఎప్పుడూ కూడా విషయ ప్రాధాన్యం అయి ఉండాలి. దానినే వ్యాకరణ పరిభాషలో కర్తృర్థకం అంటాము. శీర్షిక విషయ ప్రాధాన్యం అయినప్పుడే పాఠకులను ఆకర్షిస్తుంది. లేదంటే పాఠకులు ముఖంతిప్పేసుకునే పరిస్థితి ఉంటుంది.

1.5. సంక్షిప్తం

ప్రపంచ ప్రఖ్యాత రచయిత విలియం షేక్స్పియర్ తాను 1603లో రాసిన హామ్లెట్‌లో "Brevity is the soul of the wit" అంటాడు. రెండవ అంకం, రెండవ సన్నివేశంలో ఆ రచనలోని పాత్ర పొలోనియస్ చేత ఈ మాట అనిపించాడు. దాని అర్థం "తెలివైనవాళ్లు తెలివైన విషయాన్ని అతి తక్కువ మాటల్లో వ్యక్తం చేస్తారు". అలాగే ఛెకోవ్ అనే రచయిత కూడా "Brevity is the sister of talent" అంటాడు. సుమారుగా ఛెకోవ్‌ది కూడా షేక్స్పియర్ అభిప్రాయమే. గుడిపాటి వెంకటాచలం వంటి రచయితలు కూడా రచనకు ఉండాల్సిన మౌలిక లక్షణాల్లో సంక్షిప్తత కూడా ఒకటి అని చెప్పారు. స్థూలంగా చూసినప్పుడు, చెప్పదల్చుకున్న విషయం ఏమాత్రం దెబ్బతినకుండా, సంక్షిప్తంగా ఉండడం అనేది ఏ రచనకైనా ఉండాల్సిన మౌలిక లక్షణం. శీర్షికకన్నా, రచన ఎన్నోరెట్లు పెద్దది. అటువంటి రచనకే సంక్షిప్తంగా ఉండడం అవసరం అనుకున్నప్పుడు శీర్షిక ఎంత సంక్షిప్తంగా ఉండాలో అర్థం చేసుకోవచ్చు. పెద్దపెద్ద వాక్యాలతో, ప్యారాగ్రాఫులాగా ఉండే శీర్షికలు కూడా చూస్తుంటాం. కానీ, అవన్నీ సరిగ్గా లేని శీర్షికల కిందే పరిగణించాలి. శీర్షిక ఎంత సంక్షిప్తంగా ఉంటే, అంత ఆకర్షణీయంగా ఉంటుంది.

1.6. ఖచ్చితత్వం

ఎట్టి పరిస్థితుల్లోనూ, రచనలో వ్యక్తం చేయబోయే విషయానికి సంబంధం లేని శీర్షిక, రచనకు ఉండకూడదు. అట్లా ఉంటే రచనలోని తొలి భాగాన్నో, ఇంకొక భాగాన్నో పూర్తి చేసేసరికి పాఠకులు విసుగు చెందుతారు. కనుక విషయాన్ని బోధించే సారభూతమైన మాటలనే సూటిగా శీర్షికగా ఉంచాలి. అదే ఖచ్చితత్వం.

ఇక్కడ ప్రస్తావించిన ఆరు లక్షణాలూ అంతర్గత సంబంధం ఉన్నవీ, ఒకదాన్ని మరొకటి పరిపుష్టం చేసేవి. కనుక శీర్షిక పెట్టేటప్పుడు ఈ ఆరు లక్షణాలూ తప్పనిసరిగా పాటించినప్పుడే అది ఉత్తమ శీర్షికగా నిలువగలదు. లేప్పుడు సాధారణ పాఠకులు రచనను చదవడం, అందులోని సారాంశాన్ని గ్రహించడం, తద్వారా ప్రభావితం కావడం అంటూ జరగదు. ఈ ఆరు లక్షణాలూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణోద్యమక కరపత్రాలకు పెట్టిన శీర్షికలకు ఉన్నాయా లేవా అని పరిశీలించడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం. ఉద్యమంలో భాగంగా వేలాది కరపత్రాలు వచ్చాయి. కానీ వ్యాస పరిధి, పరిమితుల దృష్ట్యా కేవలం కొన్నింటిని మాత్రమే ఉదాహరణగా తీసుకుని పరిశీలించడం జరుగుతుందిని పాఠకులు గమనించాలి.

2. తెలంగాణ రాష్ట్ర నిర్మాణోద్యమ కరపత్రాల శీర్షికలు - వైవిధ్యం

తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ వారు ప్రచురించిన కరప్రతానికి "షాకు తెలంగాణకు.. సోకు సీమాంధ్రకు.." శీర్షికతో లఘు కరపత్రాన్ని వెలువరించారు. ఇందులో తెలంగాణ ప్రాంతం విద్యుత్ రంగంలో ఎన్ని అన్యాయాలకు, ఎంత వివక్షకు గురైందో చెప్తూ చిన్నపాటి ప్రతిజ్ఞను పొందుపర్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం చేయవల్సిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కరపత్రం శీర్షికలో శబ్దాలంకారం కనిపిస్తుంది. అది కూడా అర్థవంతమైన శబ్దాలంకారం. 'షాకు-సోకు' పదాలలోని వర్ణాలకు ఉచ్చారణలో సామ్యం ఉంది. అలాగే, ఇది విద్యుత్ రంగ సమస్య కాబట్టి 'షాకు' అనే కరెంటు సంబంధిత పదం వినియోగించారు. సంక్షిప్తంగానూ, సూటిగానూ, లయబద్ధంగానూ ఉన్న ఈ శీర్షిక, పాఠకులను ఆకర్షిస్తుంది అనడంలో సందేహం లేదు.

తెలంగాణ ప్రజాఫ్రంట్, రాష్ట్ర కమిటి (2014) వారు ప్రచురించిన కరపత్రానికి "అన్నదాతలారా.. ఆత్మహత్యలొద్దు.." అనే శీర్షికతో, పాలకవర్గాలు సృష్టించిన వ్యవసాయరంగ సంక్షోభానికి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడుదాం" అనే ఉపశీర్షికతో ఒక కరపత్రాన్ని ప్రచురించారు. తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రవలస పాలన కారణంగా నీటి సంక్షోభం, వ్యవసాయరంగ సంక్షోభం, విద్యుత్ రంగ సంక్షోభం సంభవించి రైతులు ఆత్మహత్యలే శరణ్యంగా భావించిన దయనీయమైన స్థితి నెలకొన్నది. ఆ విషయాన్నే సోపపత్తికంగా వివరిస్తూ, ఆత్మహత్యలు కాదు పోరాటమే పరమావధి కావాలని పిలుపునిచ్చిన ఈ కరపత్రానికి పెట్టిన శీర్షిక సముచితంగా ఉంది. సమస్త మానవాళికి అన్నం పెట్టే అన్నదాతలారా అని ప్రత్యక్ష సంబోధనను వాడుతూ, మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు, పోరాడాలి అనే ధైర్యాన్ని నూరిపోసే శీర్షిక ఇది. దయనీయమైన స్థితిలోనూ, దిక్కుతోచని పరిస్థితుల్లోనూ ఉన్న ప్రజలకు మీకు మేమున్నాం అని భరోసా ఇవ్వడం సామాజిక బాధ్యత. అంతమాత్రమే కాకుండా, రైతులు ఆత్మహత్యల వెనుక ఉన్న బయటికి కనిపించే, కనిపించని కారణాలను శాస్త్రీయంగా వివరిస్తూ, ఆ సమస్యల పరిష్కారానికి వ్యక్తి అంతరించడం కాదు, సామూహిక పోరాటం అవసరం అని చెప్పిన ఈ కరపత్రం శీర్షిక నిడివిలో కాస్త దీర్ఘంగా ఉన్నప్పటికీ ఆ దీర్ఘత విషయ విస్తృత వలన వచ్చింది కనుక సముచితమే అని చెప్పాలి.

చరిత్ర అధ్యయన కేంద్రం వారు "తెలంగాణ ప్రజలు సీమాంధ్రతో ఎందుకు కలిసుండాలంటే..!!?? శీర్షికతో ఒక కరపత్రం వెలువరించారు. ఇది ఫక్తు వ్యంగ్యాత్మక కరపత్రం, అధిక్షేప రచన. తెలంగాణ ఉద్యమం మహోన్నతంగా నడుస్తున్న కాలంలోనే సీమాంధ్ర పెట్టుబడిదారులు సీమాంధ్ర ప్రాంతంలో సమైక్యాంధ్ర ఉద్యమం మొదలుపెట్టారు. నిజానికి అది సీమాంధ్ర మెజార్టీ ప్రజల ఆకాంక్ష కాదు, పూర్తిగా సంపన్నవర్గాల ప్రాయోజిత ఆందోళన. ఆ ఆందోళనలోని డొల్లతనాన్ని, దాని నిర్వాహకుల స్వార్థపూరిత ఆలోచనలను తెలంగాణ ఉద్యమకారులు వివిధ తలాల్లో శాస్త్రీయంగా వ్యతిరేకించారు. కానీ ఈ కరపత్రంలో ప్రకటిత వచనానికి ఒక ప్రత్యేకత ఉంది. "..అందుకు" ముక్తకంగా సాగిన ఈ కరపత్రంలో తెలంగాణ ప్రాంతం ప్రతి ప్రత్యేక అంశంలో అన్యాయానికి గురైనందువల్ల "సమైక్యంగా ఉండాలి" అని వ్యతిరేకార్థంలో, ఒక్కొక్క విషయాన్ని సంబరింగ్ ఇస్తూ సాగింది. నిజానికి ఇందులో పేర్కొన్న ప్రతీ అంశంలో తెలంగాణ ప్రాంతం, సీమాంధ్ర ప్రాంతంతో కలిసి ఉండకూడదు. "కలిసి ఉండాలి" అని చెప్పిన ప్రతీ విషయం "కలిసి ఉండకూడదు" అని అర్థానిచ్చేదే. అందుకే ఇది అధిక్షేపం అయ్యింది. ఈ అధిక్షేప రచనకు పెట్టిన శీర్షికకూ, ఆ శీర్షికలో వాడిన విరామ చిహ్నాలకూ అర్థవంతమైన లక్షణం ఉన్నది. కనుక ఈ శీర్షిక కూడా సమర్థవంతమైనదే అని చెప్పాలి.

తెలంగాణ రీసర్చ్ స్కాలర్స్ ప్రచురించిన ఒక కరపత్రానికి "కదలిరండి రెండవ తెలంగాణ విమోచనోద్యమానికి".. ఆనాడు రజాకార్ల నుండి - నేడు ఆంధ్రవలస పాలననుండి" అనే శీర్షిక పెట్టారు. ఈ శీర్షిక, ఉపశీర్షికల్లోనే కరపత్ర సారాంశం మొత్తం వ్యక్తమయ్యింది. నిజానికి "తెలంగాణ విమోచనోద్యమం" అన్న పదబంధం, 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కాలంలో ఉదయించినది. ఆనాటి నైజాం పాలనకు, దానికి ఆలంబనగా ఉన్న భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వేలాది గ్రామాలను, లక్షలాది ఎకరాల భూమిని రైతాంగ సొంతం చేసింది. అట్లా 'దున్నేవాడిదే భూమి' నినాదంగా సాగిన ఉద్యమం కాబట్టే దానిని విమోచన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా, ఒక్క కెన్యాలో తప్ప ఇంకెక్కడా, ఇంతటి మహోన్నత పోరాటం సాగలేదు. కనుకనే ఆ సాయుధ రైతాంగ పోరాటం, చరిత్రలో అంత పేరెన్నికగన్నది. ఆ పోరాటంలో రూపుదిద్దుకున్న 'విమోచనోద్యమం' అన్న మాట, రాజాకార్ల దురాగతాలతో పోటీపడుతున్న ఆంధ్రవసల పాలకుల పాలన విషయంలో వినియోగించబడింది. సామ్యం చెప్పడం తేలికేగాని, విషయాధారిత శాస్త్రీయత లేకపోతే సామ్యం నిలబడలేదు. రజాకార్లు ప్రత్యక్ష పద్ధతిలో తెలంగాణ ప్రజలను పీడిస్తే, సీమాంధ్ర పాలకులు ఇంకొక మెట్టు ఎక్కి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తెలంగాణ ప్రజలను పీడిస్తూ అత్యంత అమానవీయంగా వివక్ష చూపుతూ అణచివేశారు, అనేకమంది తెలంగాణ ప్రజల అకాల మరణాలకు కారణమయ్యారు. కనుక విషయబోధకమూ, సంక్షిప్తమూ, ఖచ్చితత్వమూ ఉన్న ఈ శర్షిక అత్యంత అర్థవంతమైనది.

ప్రొ॥జయశంకర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్(2011) వారు ప్రచురించిన ఒక కరపత్రానికి "ఆత్మబలిదానాలు ఆగిపోయేదెట్లా?" అనే శీర్షిక పెట్టారు. మలిదశ ఉత్తరార్ధ ఉద్యమంలో 1300లకు పైగా విద్యార్థులు, సామాన్య ప్రజలు తమ ఆత్మహత్యలతోనైనా తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలనుకున్నారు. ఇది చారిత్రాత్మకమైన విషయంగా తప్పకుండా పరిగణించాల్సిందే. ఉద్యమ రూపంగా 'ఆత్మహత్య' అన్నది ముమ్మాటికీ తప్పే. అయినా అనివార్యమైన స్థితిలోకి అప్రయత్నంగా నెట్టబడ్డ తెలంగాణ ప్రజలు ఈ పోరాట రూపాన్ని ఎన్నుకున్నారు. మనసును కలచివేసే విషయమైనా, ఉద్యమంలో అదొక భాగమైంది. నిర్వీర్యమై పోయిన ప్రజలు పోరాటాన్ని ఊపిరిగా మార్చుకోవాలిగానీ, ఆత్మబలిదానాలు చేసుకోవద్దు అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఘోషించింది. అయితే, దాన్ని నిర్మాణాత్మకంగా, విస్తృతంగా ప్రచారం చేయవల్సిన బాధ్యత ఉద్యమకారులమీద పడింది. కనుక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొ॥జయశంకర్ పేరుమీద నిర్మాణమైన ఒక సంఘం ఆత్మ బలిదానాలను ఆపడంలో ఒక ప్రయత్నంగా ఈ కరపత్రాన్ని వెలువరించింది. రూపపరంగా ఈ శీర్షిక అన్ని విషయాల్లోనూ సముచితమైనదిగానే వ్యక్తమవుతోంది.

విరసం(2006) వారు "ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం" శీర్షికతో ఒక కరపత్రాన్ని ప్రచురించారు. విరసం ప్రాపంచిక దృక్పథం మార్క్సిజం. మార్క్సిస్టు దృష్టికోణంలోంచే వారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు. కనుక తెలంగాణ రాష్ట్రం అంటే కేవలం భౌగోళికంగా ఏర్పాటయ్యేది కాదు, అది ప్రజా తెలంగాణగా ఉండాలన్నది వారి అవగాహన. చివరికి పార్లమెంటుద్వారానే తెలంగాణ రాష్ట్రం వస్తుంది కానీ, దానికోసం చేయవల్సింది లాబీయింగ్ కాదని, ప్రజా ఉద్యమాలే దానికి పునాదిగా ఉండాలని విరసం అనేకమార్లు ప్రకటించింది. కనుకనే అనేక ప్రజా ఉద్యమాల చారిత్రక ఉదాహరణలిస్తూ, తెలంగాణ ప్రాంత సమస్యల్ని, చేయవల్సిన పోరాటాన్ని వివరిస్తూ ఈ కరపత్రాన్ని ప్రచురించారు. అందులో స్పష్టంగా ప్రజా ఉద్యమాల ఆవశ్యకతను తెలియజేశారు. కనుకనే ఈ శీర్షికను ఎంచుకున్నారు. విరసంవారు ఉద్దేశించిన లక్ష్యాన్ని, నేరుగా, సంక్షిప్తంగా, సుబోధకంగా ఉన్నటువంటి ఈ శీర్షిక నెరవేర్చిందనే చెప్పాలి. విరసంవారే ప్రచురించిన మరొక కరపత్రానికి "పెనం మీది నుండి పొయ్యిలో పడ్డ తెలంగాణ విముక్తి చెందలేదు" అనే శీర్షిక పెట్టారు. 'పెనం మీనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టు' అన్నది జాతీయం. తెలుగు ప్రజలందరికీ తెలిసిన జాతీయమది. దాన్ని తెలంగాణ ప్రాంత పరిస్థితికి సామ్యంగా చెప్పారు. ఆ కరపత్రంలో "1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విలీనం పేరిట విద్రోహం జరిగిందే తప్ప విముక్తి లభించలేదు. పైగా 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటానికి ప్రాతిపదిక 1948 సెప్టెంబర్ 17న తయారైందని చెప్పక తప్పదు. తెలంగాణ ప్రాంతం నైజాం దొరల చేతుల్లో నుంచి ఆంధ్ర దొరల చేతుల్లోకి వచ్చింది. ప్రజల ప్రమేయం లేని బూర్జువా రాజకీయ పార్టీలు 'పెద్దమనుషుల ఒప్పందం' చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు కారణమయ్యాయి. తెలంగాణ ప్రజలు మాత్రం పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డారు. పెద్దమనుషుల ఒప్పందంలో రాసుకున్న మాటలన్ని నీటి మీది రాతలయ్యాయి" అని ఉన్నది. ఈ మాటల్లోని భావనే కరపత్ర సారాంశం. శీర్షిక అన్నది రచన సారాంశాన్ని వ్యక్తం చేసే అత్యంత సంక్షిప్తమైన, సరళమైన, సూటిదైన రూపం. కనుక ఈ కరపత్రానికి ఉన్న శీర్షిక సముచితంగా ఉంది.

సిల్వేరి శ్రీశైలం అనే తెలంగాణ జర్నలిస్టు "సిగ్గులేని సీమాంధ్ర మీడియాను తరిమికొట్టాలి" పేరుతో ఒక వ్యక్తిగత కరపత్రం ప్రచురించారు. జర్నలిజంలో ఎల్లో జర